RNI Reg-No.APTEL/2005/19204

ESTD : 1996

# నేటి మనదేశం

తెలుగు దినపత్రిక

Simultaneously published from Tirupati, Vijayawada, Visakhapatnam & Hyderabad

https://netimanadesam.com/

సంపుటి :21 సంచిక 102 తిరుపతి సంపాదకులు: కె.యస్.రంగశాయి సోమవారం 13-4-2026 పేజీలు :8 వెల: 1-00

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత రుతువు, చైత్ర మాసం, తిథి॥ ఏకాదశి రా॥9.32, ధనిష్ఠ మ॥12.48, వర్జ్యం రా॥ 8.09 -9.47, దుర్ముహూర్తం మ॥ 12.26-1.15, శుభ సమయం మ॥ 1.30-3.00, రాహుకాలం ఉ॥7.30-9.00, సూర్యోదయం ఉ॥ 5.59, సూర్యాస్తమయం సా॥ 6.08 గం॥

**న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది** 2లో

## అమరావతిలో క్వాంటమ్.. మహత్తర ముందడుగు

– మంత్రి నారా లోకేశ్



**అమరావతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటమ్ ఏర్పాటు చిన్న చిన్న అడుగులు కాదని.. ఓ మహత్తర ముందడుగని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి ప్రతి రోజూ మమ్మల్ని ఆశ్చర్యపరుస్తోందన్నారు. ఐటీ దిగ్గజం మిగతా 2లో..

## మహదేవుని సత్రంలో పుష్కరాల పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని మహదేవునిసత్రంలో పుష్కర పనులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. రాజమహేంద్రవరంలో రూ.9.55 కోట్లతో ఆరు అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2027 జూన్ 26 నుంచి గోదావరి మిగతా 2లో..





## గానకోకిల ఆశా భోంస్లే కన్నుమూత

**ముంబయి, ఏప్రిల్ 12:** పముఖ గాయని ఆశా భోంస్లే (92)ఇకలేరు. ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆమె కుమారుడు ఆనంద్ బోంస్లే ఈ విషయాన్ని ధ్రువీకరించారు. తన తల్లి అంత్యక్రియలు సోమవారం సాయంత్రం ముంబయిలోని శివాజీ పార్క్‌లో నిర్వహిస్తామని తెలిపారు. ఛాతీలో ఇన్ఫెక్షన్ సోకడంతో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడగా ఆశా భోంస్లేను కుటుంబ సభ్యులు శనివారం రాత్రి ఆస్పత్రిలో మిగతా 2లో..

## జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** దక్షిణ కశ్మీర్‌లో 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఏటా వైభవంగా నిర్వహించే యాత్ర తేదీలు ఖరారయ్యాయి. జులై 3 నుంచి ఇది ప్రారంభం కానుంది. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆదివారం ఈ మేరకు ప్రకటించారు. 57 రోజుల పాటు కొనసాగే ఈ యాత్ర.. ఆగస్టు 28న ముగుస్తుందన్నారు. యాత్ర చేపట్టాలనుకునే భక్తులు ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్స్ చేసుకోవచ్చన్నారు. జమ్మూకశ్మీర్ బ్యాంకు, ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఎస్ బ్యాంకులకు దేశవ్యాప్తంగా ఉన్న 554 శాఖల్లో దరఖాస్తుదారులు ముందస్తు నమోదులు చేసుకోవచ్చని వెల్లడించారు. ఇక బోర్డు నిబంధనల ప్రకారం.. పదమూడేళ్లలోపు వయసున్న పిల్లలను, 70 ఏళ్లకు పైబడిన వృద్ధులను ఈ యాత్రకు అనుమతించరు.

## వడగాలుల అలర్ట్.. ఏపీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఎండలు

– పలు మండలాలపై వడగాలుల ప్రభావం..

**అమరావతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సోమవారం మొత్తం 51 మండలాల్లో తీవ్ర వడగాలులు, 49 మండలాల్లో సాధారణ వడగాలులు ప్రభావం చూపనున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. తీవ్ర వడగాలుల ప్రభావం శ్రీకాకుళం జిల్లాలో 9 మండలాలు, విజయనగరం జిల్లాలో 18 మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 15 మండలాలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఒక మండలం, పోలవరం ప్రాంతంలో 3 మండలాలు, అనకాపల్లి జిల్లాలో 3 మండలాలు, ఏలూరు జిల్లాలో 2 మండలాల్లో ఉండే అవకాశం ఉందని తెలిపారు. అలాగే సాధారణ వడగాలుల ప్రభావం శ్రీకాకుళం జిల్లాలో 2 మండలాలు, విజయనగరంలో 5, అల్లూరి జిల్లాలో 4, పోలవరం ప్రాంతంలో 9, అనకాపల్లి జిల్లాలో 5, కాకినాడ జిల్లాలో 5, తూర్పుగోదావరి జిల్లాలో 9, ఏలూరులో 4, ఎన్టీఆర్ జిల్లాలో 3, పల్నాడు జిల్లాలో 2, నంద్యాల జిల్లాలో ఒక మండలంలో వడగాలుల ప్రభావం ఉండవచ్చని అధికారులు తెలిపారు.

**ఆదివారం తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు..**



ఈరోజు(ఆదివారం) ఏపీలోని పలు ప్రాంతాల్లో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. కడప జిల్లా పొట్టిపాడులో 43.8 డిగ్రీల సెల్సియస్, తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో 43.1 డిగ్రీలు, నంద్యాల జిల్లాలో 42.9 డిగ్రీలు, అనంతపురం జిల్లా తెరన్నపల్లెలో 42.3 డిగ్రీలు, కర్నూలు జిల్లా గూడూరులో 42.1 డిగ్రీలు, పల్నాడు జిల్లా దుర్గిలో 41.8 డిగ్రీలు, శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నంలో 41.6 డిగ్రీలు, మార్కాపురం ప్రాంతం అనుమలపల్లి, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 41.2 డిగ్రీలు, పశ్చిమగోదావరి జిల్లా పోడూరులో 41.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు తగ్గించాలని కోరారు.

**ప్రజలకు సూచనలు – జాగ్రత్తలు..**

ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ మిగతా 2లో..

## జగన్‌ది ఉగ్రవాదాన్ని మించిన ఉన్మాదం

– మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉగ్రవాదాన్ని మించిన ఉన్మాదంతో జగన్ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. చంపేస్తాం, నరుకుతాం, అంతు చూస్తామంటున్నారని మండిపడ్డారు. "అధికారంలోకి వస్తే ఉన్నవి పడగొడతాం, పనులు ఆపేస్తాం అని జగన్ అంటున్నారు. పరిటాల రవి నుంచి వివేకా హత్య వరకు సాక్షులు ఎలా చనిపోతున్నారు. రంగా హత్యలో ప్రధాన నిందితుడి కుమారుడు ఎక్కడ ఉన్నారు?డ్రగ్స్‌తో యువతకు ఉపాధి కల్పించడమే ఆయన పాలసీ. గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టాలి" అని అన్నారు.

## మా నమ్మకాన్ని పొందలేకపోయింది.. అమెరికా వల్లే చర్చలు విఫలం: ఇరాన్



**టెహ్రాన్, ఏప్రిల్ 12:** యుద్ధం ముగింపునకు సంబంధించి అమెరికాతో చర్చలు విఫలం కావడానికి ఆ దేశమే కారణమని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ఘాలిబఫ్ ఆరోపించారు. 21 గంటల పాటు జరిగిన చర్చల సందర్భంగా తమ ప్రతినిధి బృందం సానుకూల ప్రతిపాదనలు అందించిందని చెప్పారు. అయినప్పటికీ.. అమెరికన్లు తమ నమ్మకాన్ని పొందలేకపోయారని 'ఎక్స్' వేదికగా తెలిపారు. అగ్రరాజ్యంతో చర్చలకు ఇరాన్ తరఫున ఘాలిబఫ్‌తోపాటు విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నాయకత్వం వహించిన విషయం తెలిసిందే. "యుద్ధం ముగింపు విషయంలో మాకు సదుద్దేశం, సంకల్పం ఉన్నాయని చర్చలకు ముందే చెప్పాం. కానీ.. గత రెండు యుద్ధాల అనుభవం కారణంగా మాకు అవతలి పక్షంపై నమ్మకం లేకుండా పోయింది. చర్చల సమయంలో మా ప్రతినిధులు దూరదృష్టితో కూడిన కొన్ని ప్రతిపాదనలు మిగతా 2లో..

## ఆమె పాటలు మధుర జ్ఞాపకాలు..

– ఆశా భోంస్లే మృతికి ప్రముఖుల సంతాపం

**ముంబయి, ఏప్రిల్ 12:** ప్రముఖ గాయని ఆశా భోంస్లే (92) ఆదివారం కన్నుమూశారు. ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. 'ఆశా భోంస్లే మరణ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యాను. దశాబ్దాల పాటు సాగిన ఆమె సంగీత ప్రస్థానం.. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానుల హృదయాలను గెలుచుకుంది. ఆమె కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. ఆశా భోంస్లే జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం. ఆమె పాటలు ప్రజల జీవితాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయి' – ప్రధాని నరేంద్ర మోదీ



ఆశా భోంస్లే మరణ వార్త విని బాధపడ్డా. ఆమె ఓ దిగ్గజ గాయని. అత్యధిక పాటలు పాడి చరిత్ర సృష్టించారు. దాదాపు ఏడు దశాబ్దాల పాటు మ్యూజిక్ ఇండస్ట్రీకి సేవలందించారు. భారతీయ సంగీత జగత్తులో ఆమె పాటలు తరతరాలపాటు ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. ఆశా కుటుంబానికి, ఆమె అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" – ఏపీ సీఎం చంద్రబాబు

"ప్రముఖ గాయని, జాతీయ పురస్కార గ్రహీత, పద్మ విభూషణ్ ఆశా భోంస్లే లేరన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన విశిష్ట సేవలు, దశాబ్దాల పాటు పలు భాషల్లో ప్రదర్శించిన అపూర్వ ప్రతిభ చిరస్మరణీయం. ఆమె మరణం దేశంలోని సాంస్కృతిక, కళారంగాలకు తీరని లోటు. ఆశా కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి మిగతా 2లో..

## అమెరికాలో బొబ్బిలి టెకీ మృతి



**బొబ్బిలి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పిరిడి గ్రామానికి చెందిన సింగిరెడ్డి సాయి శ్రీ హరికృష్ణ అమెరికాలో శనివారం రాత్రి మృతి చెందాడు. ఈ సమాచారాన్ని అతడి సన్నిహితులు కుటుంబ సభ్యులకు చేరవేశారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన హరికృష్ణ ఎమ్మెస్ కోసం అమెరికా వెళ్లాడు. చదువు పూర్తి కాగానే మూడు నెలల కిందట అక్కడే ఉద్యోగం కూడా సంపాదించాడు. కుమారుడు ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు రమ, శ్రీనివాస్ ఎంతో ఆనందపడ్డారు. శనివారం తన పుట్టినరోజు సందర్భంగా స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపాడు. సాయంత్రం చెరువులో స్నానానికి దిగి మునిగి చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్న వయసులోనే సాయి శ్రీ హరికృష్ణ అకాల మరణం కలచివేసిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మృతదేహాన్ని స్వగ్రామం తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించినట్లు వెల్లడించారు.

అఖండ శక్తి, అఖండ ఉత్సాహం, అఖండ ధైర్యం, అఖండ సహనం ఇవే మన ఆవశ్యకాలు. అప్పుడే మహత్కార్యాలు సాధింపబడతాయి.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# ఆత్మరక్షణలో కాంగ్రెస్ !

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళేశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా బిఆర్ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేక పోయారు. ఇది యాదృచ్ఛికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది. మంత్రులందరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొంగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా... ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తుందో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములకు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్ సైన్యంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు రాజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శుక్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు ఖంగుతిన్నారు. ఏదో అనుకుంటో ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు. ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు తాళ్లు పట్టుకొని గేటుకు అడ్డుగా రక్షణ వలయంగా నిల్చున్నా రైతులు లెక్క చేయలేదు. ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ ముందుకు తోసుకుంటూ వెళ్లారు. లోపలి వైపు ప్రైవేట్ సైన్యం గేటును అదిమిపట్టినా రైతులు పట్టువీడకపోవడంతో ఒక్కసారిగా గేటు తెరుచుకుంది. దీంతో పదుల సంఖ్యలో రైతులు లోపలికి వెళ్లి బౌన్సర్లను తరిమికొట్టారు. ఒకేసారి పెద్ద ఎత్తున రైతులు రావడంతో బౌన్సర్లు భయంతో భూముల్లోకి పరుగులు తీశారు. రెండేండ్లుగా తమల్ని తమ భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న బౌన్సర్లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు వారిని ఉరికించారు. ఈ క్రమంలో కొంతమంది బౌన్సర్లు గుంతల్లో పడిపోగా మరికొందరిని రైతులు పట్టుకొని దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయితే ఎవరిపైనా దాడులు చేయొద్దని విశారదన్ మహరాజ్ వచ్చి రైతుల్ని వారించి, బౌన్సర్లను అక్కడినుంచి పంపించారు. ఆ తర్వాత రైతులు భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్ కంపెనీలు ధ్వంసం చేసిన బోర్లను, బావులను పూడ్చిన తీరును విశారదన్ మహరాజ్‌కు చూపించారు. పొలాల కోసం వేసుకున్న పైపులను కూడా ధ్వంసం చేశారని, కాలువలను లేకుండా చేశారని, కరెంటు వైర్లను తగులబెట్టారని రైతులు వాటిని చూపుతూ ఆవేదన చెందారు. చాలాకాలం తర్వాత పొలాల్లోకి వెళ్లినందుకు రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు. మొన్న వట్టినాగుల పల్లి, ఇవాళ నాదర్‌గుల్ భూముల విషయంలో ప్రభుత్వం తీరుపై అనుమానాలు ఉన్నాయి. వీటిపై నిజాలు చెప్పాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది.

## పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు.. మూడు లైన్ల విప్ జారీ చేసిన బీజేపీ



**న్యూఢిల్లీ:** ఈనెల 16,17,18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో తమ పార్టీ ఎంపీలకు బీజేపీ మూడు లైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా ఈ సమావేశాల సమయంలో తప్పనిసరిగా హాజరుకావాలని ఆ విప్‌లో కోరింది. కేంద్ర మంత్రులతో సహా ఎంపీలంతా ఈ మూడు రోజులు సభలోనే ఉండాలని, ఎలాంటి సెలవులు మంజూరు చేసేదిలేదని, హాజరు కచ్చితంగా ఉండాలని విప్ పేర్కొంది. ఈ ప్రత్యేక సమావేశాల్లో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుపై దృష్టి పెట్టడం, రిజర్వేషన్ అమలు కాలపరిమితికి సంబంధించి కీలక సవరణలు చేసే అవకాశం ఉంది. జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని నారీశక్తి వందన్ అధినయం-2023 చెబుతోంది. అయితే జనగణనలో జాప్యం జరుగుతున్నందున 2011 జనాభా లెక్కల ఆధారంగానే ముందుకు వెళ్లాలని కేంద్రం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. కాగా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్లు అమలయ్యేందుకు పార్టీలకు అతీతంగా అందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపాలని ఎంపీలను ప్రధాని మోదీ కోరారు. ఈ మేరకు పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన లేఖ రాశారు. 16వ తేదీ నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చారిత్రక చర్చ జరుగుతుందని, ఈ ప్రత్యేక సమావేశం మన ప్రజాస్వామ్య మరింత పటిష్టం చేసే అవకాశమవుతుందని చెప్పారు. సవరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ పార్లమెంటు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంటుందనే గట్టి నమ్మకం తనకుందని అన్నారు.

## న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

### – హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## మహిళల ఆర్థిక స్వాలంభనకు స్వయం ఉపాధి కీలకం..

### రైజ్ శిక్షణ వర్క్‌షాప్‌ల ద్వారా మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయాలన్నదే లక్ష్యం.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహిళల ఆర్థిక స్వాలంభన సుస్థిర భవిష్యత్తుకు స్వయం ఉపాధి మార్గాలు కీలక పాత్ర వహిస్తాయని రైజ్ సెంటర్ ద్వారా మహిళలకు చేతి వృత్తులపై శిక్షణ ఉపాధి అవకాశాలపై వర్క్‌షాప్‌లను నిర్వహించి ప్రతి మహిళాలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిదేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

విజయవాడ రూరల్ మండలం గుంటుపల్లిలో ఏర్పాటు చేసిన రైజ్ శిక్షణ కేంద్రంలో సోలార్ పోటోవాల్‌టిక్ టెక్నిషన్ శిక్షణ పొందిన 28 మంది మహిళలకు టూల్ కిట్‌లు, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం 50 మంది మహిళలకు తేనేటీగల పెంపకం పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైజ్ సెంటర్ ద్వారా మహిళలు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపాధిగా మార్చుకుని ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ, సహాయక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు అడుగులు వేయాలన్నారు. మహిళలు పొందుతున్న శిక్షణను కేవలం నేర్చుకోవడానికే పరిమితం కాకుండా, ఆచరణలోకి తీసుకువచ్చి ఆదాయ మార్గాలుగా మార్చుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని పారిశ్రామిక, వ్యాపార యూనిట్లు ప్రారంభించాలన్నారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు కృషిచేస్తున్న వాసవ్య మహిళా మండలి గోకుల్ ఎంటర్ ప్రైజెస్ సంస్థల ప్రతినిధులను అభినందిస్తున్నానన్నారు, మహిళలకు ఫ్యాబ్రిక్ పెయింటింగ్ ట్యాంజోర్ పెయింటింగ్ శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన శ్రీమతి ప్రతిభను ప్రత్యేకంగా దార్శినీకత ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు.

కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి కీర్తి, గోకుల్ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ శ్రీమతి వడ్డీ సంతోషిలక్ష్మీ, మహేష్, శ్రీమతి ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

## యనమల రామకృష్ణుడిని పరామర్శించిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు



**కాకినాడ, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మాజీ ఆర్థిక మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడిని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పరామర్శించారు. ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన యనమలకు వైద్యుల సూచన మేరకు స్టెంట్ వేయించుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్న యనమలను ఆదివారం ఉదయం ఆయన నివాసంలో కలిసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. యనమల త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వైద్య సేవలపై కూడా వివరాలు తెలుసుకున్నారు.

## మొదటి పేజీ తరువాయి

## గానకోకిల ఆశా భోంస్లే కన్నుమూత

చేర్చారు. మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కారణంగా మరణించినట్లు ఆమెకు చికిత్స అందించిన వైద్యుల్లో ఒకరైన డాక్టర్ ప్రతీప్ సందానీ మీడియాకు తెలిపారు. ఆశా భోంస్లే మృతి పట్ల సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు సోషల్ మీడియాలో సంతాపం ప్రకటిస్తున్నారు. 1933లో మహారాష్ట్రలోని సాంగ్లీలో ఆశా భోంస్లే జన్మించారు. గాయనిగా సుదీర్ఘ ప్రయాణం ఆమెది. ఎన్నో వేల పాటలతో శ్రోతలను అలరించారు. చిత్ర పరిశ్రమకు చేసిన ఎనలేని కృషికిగానూ పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, మహారాష్ట్ర భూషణ్, బంగా బిభూషన్ అవార్డులు ఆమెను వరించాయి. ఆశా సినీ ప్రస్థానం 1943లో మరాఠీ చిత్రం 'మజాబ్'తో ప్రారంభమైంది. అందులో 'చలా చలా నవ్ చలా' పాట పాడారు. 1948లో బాలీవుడ్ దర్శకుడు హంసరాజ్ బహల్ పిలుపుతో ముంబయి వెళ్లారు. 1954లో వచ్చిన 'బూట్ పాలిష్'లోని పాటలతో ఆశాకు మంచి గుర్తింపు దక్కింది. 'దమ్ మారో దమ్', 'చురా లియా హై తుమ్నే జో దిల్ కో' తదితర పాటలు సంచలనం సృష్టించాయి.తెలుగు సినిమాల్లో ఆశా భోంస్లే పాడింది తక్కువ పాటలే అయినా దేనికదే ప్రత్యేకం. 80ల నుంచి 2007 వరకూ తెలుగులో పాడారు. 'ఇది మౌనగీతం' (పాలు నీళ్లు), 'సీతాకాలం ప్రేమకు' (అశ్వమేధం), 'ఐసాలకిడీ' (పవిత్ర బంధం), నాలో ఊహలకు (చందమామ) తదితర పాటలతో ఆమె అలరించారు. తన సోదరి, ప్రముఖ గాయని లతా మంగేష్కర్ వ్యక్తిగత కార్యదర్శి గణపతిరావును పెళ్లి చేసుకున్నారు. కొన్నాళ్లకు విడాకులు తీసుకున్నారు. 1980లో ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్డీ బర్మన్‌ను వివాహమాడారు.1994లో ఆయన మరణించడంతో.. అప్పటి నుంచి తన ముగ్గురు పిల్లలు, మనవడు, మనవరాలే లోకంగా జీవితం గడిపారు.

## ఆమె పాటలు మధుర జ్ఞాపకాలు..

రిజర్వేషన్లు కల్పించడం చరిత్రాత్మకమని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు మద్దతివ్వాలని బండి పిలుపునిచ్చారు. " మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిందే. డీలిమిటేషన్‌తో పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి. తెలంగాణ అసెంబ్లీలో 60 మంది మహిళలకు అవకాశాలు లభిస్తాయి" అని బండి సంజయ్ అన్నారు. ఈ నెల 16 నుంచి 18 వరకూ జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే 'నారీశక్తి వందన్ అధినియం'బిల్లును ప్రవేశపెట్టనున్నారు. చట్టాన్ని 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలులోకి తెచ్చేలా చర్యలు చేపట్టనున్నారు.

నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా" – తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

"ఆశా భోంస్లే గాత్రం తరతరాల పాటు అనేక రకాల భావోద్వేగాలను పలికిస్తూ, భారతీయ సినిమాకు ప్రత్యేకంగా నిలిచింది. ప్రతి పాటకూ గ్రేస్ తీసుకువచ్చిన ఆమెను ఎప్పుడూ ఆరాధిస్తా. భారతీయ చిత్ర పరిశ్రమ భర్తీ చేయలేని ఓ స్వరాన్ని కోల్పోయింది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" – చిరంజీవి

'ఆశా భోంస్లే మరణవార్త విని తీవ్రంగా దుఃఖిస్తున్నా. ఆమె మధురమైన స్వరం దశాబ్దాల పాటు భారతీయ సినిమాకు ప్రాణంగా నిలిచి, లక్షలాది హృదయాలను తాకింది. తరతరాలు నిలిచిపోయే జ్ఞాపకాలను వదిలివెళ్లారు. ప్రేమ, గౌరవంతో ఆమెను ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంటాం. ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి' – ఎన్టీఆర్

"గొప్ప గాయని ఆశా భోంస్లే మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తరతరాలుగా తన పాటతో ఎంతోమంది హృదయాలను మంత్రముగ్ధులను చేసిన గాయని. ఎన్నో బెంగాలీ పాటలను కూడా ఆమె పాడారు. 2018లో రాష్ట్ర అత్యున్నత పౌర పురస్కారం 'బంగ బిభూషణ్'ను ఆమెకు ప్రదానం చేశాం. ఆమె కుటుంబం, అభిమానులు, మొత్తం సంగీత పరిశ్రమకు నా సానుభూతి వ్యక్తం చేస్తున్నా" – మమతా బెనర్జీ

'భారతీయ సంగీత ప్రపంచంలో ఒక గొప్ప కంఠం ఈరోజు మూగబోయింది. ఆమె తన పాటలతో తరతరాలకు ఆనందాన్ని పంచారు. లెక్కలేనన్నీ భావోద్వేగాలను స్పృశించారు. లతా దీదీ తర్వాత సంగీత పరిశ్రమలో ఒక గొప్ప శకానికి మూల స్తంభంలా నిలిచారు. ఆమె మరణంతో నేడు అది కూలిపోయింది' – శివసేన (ఖదీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే

"ప్రముఖ గాయని ఆశా భోంస్లే కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆశాజీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. సుదీర్ఘ కాలం హిందీతోపాటు మరాఠీ, తెలుగు, బెంగాలీ తదితర భాషల్లో సినీ గీతాలు ఆలపించిన మధుర గాయని ఆమె. పాశ్చాత్య సంగీత శైలి గీతాలను సైతం ఆలపించి ఒక తరం యువతను ఉర్రూతలూగించారు. దమ్ మారో దమ్, ఇన్ ఆంఖో కీ మస్తీ, రాధా కైసే న జలే... లాంటి గీతాలతో సినీ, సంగీతాభిమానులను అలరించారు. తెలుగులో ఆశాజీ పాడిన గీతాలు తక్కువే అయినా హిందీ గీతాలతో తెలుగు రాష్ట్రాల్లో చిరపరిచితమే. ఆశా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" – ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

"ఆశా భోంస్లే గొంతు మూగబోవడం సంగీత ప్రపంచానికి తీరని లోటు. భారతీయ భాషల్లో ఏళ్ల పాటు తన సుమధుర స్వరంతో వీనుల విందైన పాటలు అందించిన లెజెండరీ సింగర్. ఆశాజీ భౌతికంగా మనకు దూరమైనా.. పాట రూపంలో జీవించే ఉంటారు. మహా గాయని మృతి పట్ల నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా" – ఏపీ మంత్రి నారా లోకేశ్

"ఆశా భోంస్లే మరణం కలచివేసింది. ఆమె స్వరం ఎప్పటికీ నిలిచే ఉంటుంది. ఆశా కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా"– అల్లు అర్జున్

"ఆశాజీ మరణం నన్ను బాధించింది. నిశ్శబ్దంగా వీడ్కోలు పలికినా.. ఆమె పాటలు మనతో ఎప్పటికీ ఉండిపోతాయి" –నారా రోహిత్

కమల్‌హాసన్, సంజయ్‌దత్, సన్నీదేవోల్, మనోజ్ బాజ్‌పాయ్, ఏఆర్ రెహమాన్, తమన్, శంకర్ మహదేవ్ తదితరులు ఆశా భోంస్లే మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్, జియో స్టూడియోస్, వైజయంతీ మూవీస్ తదితర నిర్మాణ సంస్థలూ సంతాపం తెలిపాయి.

## మా నమ్మకాన్ని పొందలేకపోయింది.. అమెరికా వల్లే చర్చలు విఫలం: ఇరాన్

చేశారు. కానీ.. మా నమ్మకాన్ని చూరగొనడంలో అమెరికా విఫలమైంది. ఇరాన్ ఆలోచన విధానాన్ని, సూత్రాలను బాగా అర్థం చేసుకుంది. ఇప్పుడు మా విశ్వాసాన్ని గెలుచుకోగలదా? లేదా? అనేది ఆ దేశం చేతుల్లో ఉంది. ఇరాన్ అంటే 9 కోట్లమంది ప్రజల సముదాయం. సుప్రీం లీడర్ పిలుపును అనుసరించి.. వారంతా వీధుల్లోకి వచ్చారు. మా ప్రజల హక్కుల సాధనకు సైనిక పోరాటంతోపాటు దౌత్యం కూడా ఓ మార్గమని భావిస్తున్నాం. అదేవిధంగా 40 రోజుల యుద్ధంలో సాధించిన విజయాలను సుస్థిరం చేసుకునే దిశగా మా ప్రయత్నాలను విరమించుకోం" అని ఘాలిబఫ్ అన్నారు.

### ఇరాన్‌పై ట్రంప్ తదుపరి అస్త్రం అదేనా..?

పాకిస్థాన్ వేదికగా ఇరాన్– అమెరికాల మధ్య నిర్వహించిన శాంతి చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. ఇరాన్ తమ షరతులు అంగీకరించని కారణంగా ఎలాంటి ఒప్పందం కుదరలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. అయితే, అమెరికా అర్థం లేని డిమాండ్లు చేసిందని ఇరాన్ ఆరోపించింది.

## అమరావతిలో క్వాంటమ్.. మహత్తర ముందడుగు

ఐబీఎంకు విశాఖ స్వాగతం పలుకుతోందని హర్షం వ్యక్తం చేస్తూ లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు. ఐబీఎం కార్యకలాపాలు ప్రారంభమవుతున్న సంకేతాలతో విశాఖ నగరానికి ఐటీ పెట్టుబడులు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. విశాఖ ఐటీ హబ్‌గా మరింత బలపడుతోందని ధీమా వ్యక్తం చేశారు.

## మహదేవుని సత్రంలో పుష్కరాల పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన

మహా పుష్కరాలు ప్రారంభమవుతాయని చెప్పారు. పుష్కరాల కోసం ఇప్పటికే మూడు సమావేశాలు నిర్వహించామని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతానికి చెందిన 12 మంది మంత్రులతో సబ్‌కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. పుష్కరాల కోసం ఇప్పటికే 18 పనులు ప్రారంభించామన్నారు.

## వడగాలుల అలర్ట్.. ఏపీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఎండలు

జాగ్రత్తలు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ లేదా రుమాలు ధరించాలి. లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం ఉత్తమం. కళ్ల రక్షణ కోసం సన్ గ్లాసెస్ వాడాలి. వేడి గాలి నేరుగా చెవుల్లోకి వెళ్లకుండా కప్పుకోవాలి. అలాగే గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

### ఆరోగ్యం, ఆహారం

శరీరం డీహైడ్రేషన్ (నీటి శాతం) తగ్గకుండా ఉండటానికి మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం ఎక్కువగా తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ముఖ్యంగా గుండె జబ్బులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకుండా జాగ్రత్త పడాలి. సాధ్యమైనంత వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవడం శ్రేయస్కరం. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆస్పత్రిని సంప్రదించాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు ఎండలో ఎక్కువసేపు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలు ఈ హెచ్చరికలను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ వంటి ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు.

# శ్రీహిత స్కూల్‌లో ఫేర్‌వెల్ డే వేడుకలు





**తిరుపతి , ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుపతి జిల్లా రేణిగుంట రోడ్డులోని పూలవానిగుంట ప్రాంతంలో గల శ్రీహిత స్కూల్‌లో ఫేర్‌వెల్ డే కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాటలు, నృత్యాలు, నాటికలు వంటి కార్యక్రమాలు ఆకట్టుకుని అందరినీ మెప్పించాయి. ముఖ్యంగా దేవాన్సీ , ప్రేక్షిత్ తమ అద్భుత నృత్య ప్రదర్శనలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ చిన్నారుల ప్రతిభకు గుర్తింపుగా నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, వారి సృజనాత్మకతను వెలికితీయడం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించామని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాసవుట్ అవుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

### ప్రజా సంక్షేమం పట్టని స్థానిక ఎమ్మెల్యే అరవింద బాబు



**పల్నాడు ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :**"గుడ్ మార్నింగ్ నరసరావుపేట" కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం స్థానిక ఒకటో వార్డులోని చంద్రబాబు నాయుడు కాలనీలో పర్యటించి అక్కడ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు కాలనీ అత్యంత పేద ప్రజలు నివసించే ప్రాంతమని, చిన్న చిన్న పనులు చేసుకుంటూ, చేతివృత్తులతో జీవితం గడుపుతారని, గత 15 రోజులుగా ఇక్కడ మంచినీళ్లు రెండు పూటలా పచ్చగా వస్తున్నాయని ప్రజలు చెబుతున్నారని, పట్టణం మొత్తం వాకబు చేస్తే పట్టణం యావత్తు ఇదేవిధంగా నీళు పచ్చగా వస్తున్నాయని చెబుతున్నారని, 15 రోజులుగా నీళ్లు పచ్చగా వస్తుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందని ,ఇక్కడ స్థానిక శాసనసభ్యులు ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు? ఇళ్ల వద్ద చెత్త తీసే వాళ్ళు గత నెల రోజులుగా రావడం లేదని ,గత వైసిపి ప్రభుత్వం లో ఉన్న నగర దీపికలను తొలగించారని ,ప్రస్తుతం మున్సిపాలిటీ సిబ్బంది ఎవరు రావడంలేదని, చెత్తను కాలువలలో పడేయడం వల్ల డ్రైనేజీ పూ, చెత్త కుప్పలు ఎత్తే వాళ్ళు కూడా రావటం లేదని, పట్టణంలో గాని గ్రామీణ ప్రాంతాల్లో గాని కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఈ ప్రభుత్వం ఇచ్చిన పాపాన పోలేదని ,ఈ ప్రభుత్వ తీరు పేరు గొప్ప- ఊరు దిబ్బగా ఉందని ,పత్రికల్లో రాతలు తప్ప క్షేత్రస్థాయిలో ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, ఇళ్ల పన్నులు 15% పెంచారని ఈ డబ్బంతా తీసుకువెళ్లి రాజధానిలో పోస్తున్నారని ,చిన్న వర్షం పడితే మునిగిపోయే రాజధానిలో ఎంత డబ్బు పెట్టినా బూడిదలో పోసిన పన్నీరే ,అని నరసరావుపేటకు గత నాలుగు నెలలుగా కమీషనర్ లేదని, ఇన్చార్జిల పాలనలో మున్సిపాలిటీ నడుస్తుందని, శానిటేషన్ సెక్రటరీలు ఏం చేస్తున్నారని, మున్సిపాలిటీలో పని చేసే వాళ్లే లేరని ,నీళ్లు పచ్చగా వస్తూ ..నీళ్లలో పురుగులు కూడా వస్తున్నాయని ,ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడని ...ఎస్పీ ఆఫీసులో బాత్రూంలో 10 గంటల పాటు కూర్చునే బదులు ,వార్డుకో గంట చొప్పున 10 వార్డులు తిరిగితే ఊరు బాగుపడుద్దని ,ఈ శాసనసభ్యునికి పేకాట గంజాయి, బెట్టింగు తప్ప ఇంకేమీ పట్టదని స్థానిక శాసనసభ్యుల ఏజెంట్లు బెట్టింగ్ లకు పాల్పడే వారి దగ్గర 50 లక్షలు కలెక్ట్ చేశార ని తెలిసిందని, నియోజకవర్గంలో మద్యం ఏరులై పారుతుందని, నరసరావుపేట పట్టణ మల్లమ్మ సెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ బాగు చేయటం సంవత్సరాల తరబడి చెప్తున్నా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని ,ఈ ప్రభుత్వం ముద్దు నిద్ర విడాలని ఎమ్మెల్యే మరియు అధికారుల తీరు మారాలని ,జిల్లా కలెక్టర్ నరసరావుపేట స్పెషల్ ఆఫీసర్ గా వేయించుకొని పట్టణాన్ని బాగు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఎస్సీ, ఎస్టీలు ఉచిత సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**మల్కాపురం ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అందజేస్తున్న ఉచిత సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు అన్నారు. మల్కాపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో హరిజన్ వీధిలో విద్యుత్తు అధికారులు ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు సోలార్ సంబంధిత సౌర ఫలకాలను రాయితీపై ఉచితంగా అందచేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంతో ఇంటిపై కప్పు నుంచి సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసి, నిల్వ చేసుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా కలుగు ప్రయోజనాలపై సంబంధిత విద్యుత్తు అధికారులు ప్రచారం చేయనున్నారని గణబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు ఎస్ఈ (సూపరింటెండింగ్ ఇంజినీర్) శ్యామ్‌బాబు, ఈఈ బికే నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# 'మీకోసం' సద్వినియోగం చేసుకోవాలి

### - ఏలూరు సబ్ కలెక్టర్

**ఏలూరు ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు మీకోసం వేదిక నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న తెలిపారు. సబ్ కలెక్టర్ వినూత్న ఆదివారం మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమస్యలను అందించాలన్నారు. ప్రతి అర్జీలోని సమస్యలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాల న్నారు.

# నందమూరి బాలకృష్ణకు స్వాగతం



**రేణిగుంట,ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదివారం ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. తిరుపతిలో జరిగే వివాహ కార్యక్రమానికి హాజరుకావడానికి రేణిగుంట వచ్చిన ఆయనకు రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఆయనను కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం బాలకృష్ణ రోడ్డు మార్గాన తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి: మంత్రి ఆనం



**అన్నవరం ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** అన్నవరం దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. రూ.1.30 కోట్లతో రెండో మెట్లమార్గం ప్రారంభించిన ఆయన, రూ.11.40 కోట్లతో రత్నగిరిపై సీతారామ వసతి సముదాయం మొదటి దశ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జీ ప్లస్ 3 భవనంలో ఒక్కో అంతస్తులో 35 గదులతో 105 గదులు నిర్మిస్తున్నారు. ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కియోస్క్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం, అన్నదానం, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఆలయాల్లో అందుతున్న సేవలపై భక్తుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం సేకరణ చేస్తున్నామన్నారు. 10.50 లక్షల కోట్లు అప్పులు బహుమానంగా జగన్ ఇచ్చి వెళ్లారని విమర్శించారు.

# పుట్టమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే



**బాపట్ల ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఆదివారం బాపట్ల జిల్లా కర్రపాలెం మండలం యాజలి గ్రామదేవత పుట్లమ్మ తల్లి తిరణాల సందర్భంగా మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త కోన రఘుపతి అమ్మవారికి తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ఊరంతా ఒక్కటై.. వ్యతిరేకిస్తున్న 'జెట్టీ' ప్రతిపాదన

**(మల్కాపురం) ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 64వ వార్డు పరిధి యారాడ తీరంలో జెట్టీ నిర్మాణం ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ.. యారాడ ఊరు గ్రామస్థులంతా ఆదివారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. విశాఖ నగరానికి దాదాపుగా 15 కిలోమీటర్ల దూరంలో.. సహజ సిద్ధంగా పచ్చటి కొండల మధ్యలో ఏర్పడిన గ్రామం యారాడ అని, దీనికి సమీప సముద్రతీరంలో జెట్టీ నిర్మాణాన్ని చేపడితే అడ్డుకొంటామని గ్రామస్థులంతా ఒక్కటై ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సుమారుగా 500 వందల ఎకరాల్లో పంట భూములు, 2.600 ఎకరాల యారాడ విస్తీర్ణంలో 8 వేలకు పైగా నివాసితులున్నారు. పది తరాలుగా యారాడలో వ్యవసాయంపైన ఆధారపడి జీవిస్తున్న తమకు చేపల జెట్టీతో పెను ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణంతో సముద్రపు అలలు గతి మారి ఊరిలోకి, వ్యవసాయ భూమిల్లోకి ఉప్పు నీరు చేరితే తమ భవిష్యత్తు నాశనమైపోతుందని, ఇప్పటికే గంగవరం పోర్టు కార్యకలాపాలతో సముద్రపు పోటు పెరిగి యారాడ ఊరు కోతకు గురవుతున్న విషయం అధికారుల దృష్టిలో ఉందన్నారు. అలాగే పోర్టు కాలుష్య పొగ, దుమ్ము ధూళి గాలిలో కలిసి పంట భూములపైకి చేరుతుండడంతో అవి దెబ్బతింటున్నాయని మండిపడుతున్నారు. రైతులు సాగు చేస్తున్న మామిడి, కొబ్బరి, అరటి, జొన్న, జీడి తోటలకు నష్టం ఏర్పడుతుందని, వెంటనే ప్రభుత్వం జెట్టీ నిర్మాణ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టరుతోపాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.

## తిరుపతి జిల్లా

# రక్త దానం చేసి ప్రాణదాతలుకండి



**తొట్టంబేడు,ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈ నెల 14న పట్టణంలోని శ్రీ నల్ల గంగమ్మ దేవస్థానం బహుదూర్ పేటలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తెలిపారు. సంఘ సభ్యులు ఎం.శివ శంకర్, ఏవి. రాజా, ఎన్. శేఖర్, ఏ.బాబి,ఇ. గణేష్, సుభాష్, ఎం.మనోజ్ మాట్లాడుతూ... సంఘం ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తవుతున్న మరింత మందికి సహాయం చేయాలని ఆలోచనతో ఈ నెల 14న రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా సామాజిక సేవలో భాగస్వాములుగా కావాలని, ప్రతి ఒక్కరూ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి అంబేద్కర్ కు నివాళులు అర్పించాలని కోరారు. రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి, మనిషి కోసం మనిషిగా నిలుద్దాంఅన్ని పిలుపు నిచ్చారు. రక్తదానంతో పాటు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రక్తదానం చేయదలచిన వారు 9985024080 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని సభ్యులు తెలిపారు.

# అనుపల్లెలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**రామచంద్రపురం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండలంలోని అనుపల్లె గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. శనివారం రాత్రి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాములవారి ఆలయాన్ని పచ్చని పందిళ్లు, మామిడి తోరణాలు, పుష్పాలతో కళ్యాణ వేదికను అలంకరించి శ్రీ సీత సమేత రామ లక్ష్మణ హనుమంత ఉత్సవ విగ్రహాలను పీఠంపై అదృష్టంపజేసి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, భక్త భజనలు, శ్రీరామ నామ సంకీర్తన నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉభయ దాతలు నేసనూరు భాస్కర్, విజయలక్ష్మి దంపతులు భక్తులకు అన్న ప్రసాదాలు, పసుపు కుంకుమ బొందారాలు పంపిణీ చేశారు. ఆదివారం తెల్లవారు జామున ఉత్సవ విగ్రహాలగ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు వసంతోత్సవాలు, తోటోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# సేవాభావం స్ఫూర్తిదాయకం



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పట్టణంలోని చిల్డ్రన్ ఫ్యాన్సీ స్టోర్ వద్ద ఆదివారం హెల్పింగ్ హాండ్స్ సంస్థ కార్యక్రమాన్ని చేపట్టింది. గత కొన్ని సంవత్సరాలుగా క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాన్ని చేపడుతున్న సంస్థ నిర్వాహకులు మునీర్ భాష ను శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా అనాథలు, దివ్యాంగులకు, నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు రాజేశ్వరరావు, రమేష్ బాబు హరి నాయుడు, హరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జిమ్ ప్రారంభం



**నాయుడుపేట, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి ఆదివారం పిచ్చిరెడ్డి తోపు ప్రాంతంలో పి.లోకేష్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, దోర్నాధుల మోహన్, కె ఆర్ ఆర్ యూత్ సభ్యులు గౌతమ్, చిన్న, అజయ్ కుమార్,ఆకాష్ కుమార్ పాల్గొన్నారు.

# మార్కెట్లో తూనీకల కొలతల అధికారులు తనిఖీ



**నాయుడుపేట, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తూనీకలు, కొలతలలో తేడా వస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని గూడూరు ఇన్చార్జి తూనీకల కొలతల ఇన్ స్పెక్టర్ హెచ్.రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని మత్స్యమాంస, కూరగాయల మార్కెట్‌లో తనిఖీలు చేపట్టి, తూనికలు కొలతల శాఖ ఇన్ స్పెక్టర్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. పలు దుకాణాల్లోని యంత్రాలను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక ధరలకు అమ్మకాలు చేసినా, తూనీకల కొలతల్లో తేడాలు, ధర, ఎక్స్‌పైరీ డేట్ తెలియజేసే స్టిక్కర్లు లేకపోవడం, చికెన్ షాపుల్లో తూకాలు తక్కువగా ఉన్న మిషన్లు వాడడం, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే తగు చర్యలు చేపడుతామన్నారు. ప్రతి సంవత్సరం తూకాల మిషన్లను రెన్యువల్ చేసుకోవాలన్నారు. తూనీకల కొలతల్లో తేడాలు వస్తే తమకు సమాచారం అందిస్తే వారిపై చర్యలు చేపడతామన్నారు.

# మండలాధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన యుగంధర్ రెడ్డి



**వరదయ్యపాలెం,ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సత్యవేడు వీఎంకె కళ్యాణ మండపంలో టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు అనబాక లక్ష్మి, యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నియోజకవర్గం టిడిపి పార్టీ కో ఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రెండోసారి పిన్నమనేని యుగంధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటూ, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ, మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమానికి వరదయ్యపాలెం మండలం నుండి టిడిపి నాయకులు అయ్యప్ప రెడ్డి, నందకిషోర్ రెడ్డి, యానాటి చుంచు నాగయ్య, దశరథ, క్లస్టర్ ఇంచార్జి నిర్మల్ , రమేష్, కృష్ణమూర్తి రెడ్డి, రామలింగారెడ్డి, దొర, రమేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, మల్ నాయుడు, బాబు నాయుడు, భాస్కర్ నాయుడు, శంకర్, సునీల్, బాబు రెడ్డి, తో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ కాలనీలో పోలీసుల కార్డన్ సెర్చ్

- అణువణువూ జల్లెడ -ఎస్పి ఆదేశాలతో ముమ్మర తనిఖీలు



**పుంగనూరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెల్లవారు జాము సమయం ఇంకా సూర్యకిర ణాలు సరిగ్గా నేలను తాకకముందే పుంగనూరులోని భగత్ సింగ్ కాలనీ ఒక్కసారిగా ఖాకీల పహారాలోకి వెళ్లిపోయింది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో మదనపల్లి సబ్ డివిజన్ పోలీసు యంత్రాంగం అలికిడి లేకుండా కాలనీని చుట్టుముట్టింది. నేర రహిత సమాజమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్, అణువణువునూ జల్లెడ పడుతూ సాగింది. 50 మంది పోలీసు సిబ్బంది బృందాలుగా విడిపోయి, కాలనీలోని ప్రతి సందు, ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించడంతో పాటు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించేందుకు రికార్డులను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా అత్యంత వ్యూహాత్మకంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. సోదాలు కేవలం తనిఖీలతోనే ముగిసిపోలేదు. పుంగనూరు అర్బన్ సీఐ బి. సుబ్బరాయుడు కాలనీ వాసులతో నేరుగా ముచ్చటించి భద్రతపై భరోసా కల్పించారు. మీ భద్రతే మా ప్రాధాన్యత.. మీ వీధిలో అపరిచితులు తచ్చాడుతున్నా, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా పోలీసులకు సమాచారం ఇవ్వండని కోరారు. ఇళ్లు అద్దెకు ఇచ్చే ముందు అద్దెదారుల వివరాలు ఆరా తీయాలని, వేసవి కాలంలో ఇంటి జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చని అవగాహన కల్పించారు. ఈ ఆపరేషన్‌లో పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్‌తో పాటు ఎస్సైలు అన్సార్ బాషా, రమణ, చంద్రశేఖర్, రమేష్ తమ సిబ్బందితో కలిసి ప్రతి ప్రాంతాన్ని పర్యవేక్షించారు.

## అంబేద్కర్ జెండా ఆవిష్కరణ



**పుంగనూరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీ నెల్లూరు పల్లి గ్రామంలో ఆదివారం ఏపీ రాష్ట్ర దళితుల సంక్షేమ సేవా సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు శంకరప్ప డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బోర్డును ఏర్పాటుచేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం చేయాలన్న తన కల ఇప్పటికి నెరవేరినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈస్ట్ పేట రాజా, పెంచిపల్లి కృష్ణప్ప, కొర్ల రామయ్య, భగత్ సింగ్ నరసింహులు, బ్యాంకు రెడ్డప్ప, పెద్ద ఉప్పరపల్లిరాజశేఖర్, చిన్నబ్బా , మర్లపల్లికృష్ణప్ప ఎమ్మార్పీఎస్ నరసింహులు, చిన్న రాయుడు,సిటీ గంగప్ప, ఏ కుమార్, మర్లపల్లి కే సుబ్రహ్మణ్యం, పతెమ్మ గారి పల్లి.అశోక్, బూడిది పల్లి ఈశ్వర్ పాల్గొన్నారు.

## యానాది గర్జన విజయవంతం చేయండి

- చేవూరి దుర్గా ప్రసాద్



**కందుకూరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** యానాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల14న యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి చిన్న పెంచలయ్య ఆదేశాల మేరకు కుప్పం కేంద్రంగా యానాది గర్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ గర్జనకు జిల్లా వ్యాప్తంగా వేలాది మందిగా తరలి వచ్చి యానాది గర్జనను విజయవంతం చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యానాది సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చేవూరి దుర్గా ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ , యానాదుల అభివృద్ధికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కుప్పంలో జరిగే యానాది గర్జన రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక దిక్సూచిగా వుంటుందని, ఆగర్జనలో యానాదుల సత్తా ఏమిటో తెలియాలంటే వేలాదిగా కదిలి రావాలన్నారు. యానాది కుటుంబాలలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ గర్జనకు తరలి రావాలి అని పిలుపునిచ్చారు.

## రాసలీలలు... లంచాలు వసూళ్లు.....!!!

పదిహేను రోజుల్లో... పరువు మొత్తం పాయె







**పల్నాడు ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** జిల్లా లో పలువురు పోలిస్ అధికారులు, సిబ్బంది పనితీరు పట్ల ప్రజల్లో తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి... జిల్లా లో పదిహేను రోజుల్లో కొందరి సిబ్బంది వల్ల శాఖ పరువు పోతుందని పలువురు పోలిస్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టేషన్ కు వచ్చిన మహిళ తో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే ఆరోపణలతో ఒక సిఐ పై బదిలీ వేటు పడగా, పరువు హత్య కేసులో లంచం తీసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించాడనే ఆరోపణలతో మరో సిఐ సస్పెండ్ అయ్యాడు... బాధ్యులపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారు... ఇవి ముగిసే లోపే ఎ ఎస్ ఐ రాసలీలల వీడియో హాల్ చల్ తో 15 రోజుల్లో పలువురు పోలీసుల వల్ల పరువు పోతుందని పలువురు అధికారులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పెదబయలులో విషాదం..

- ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతి



**పెదబయలు ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో విషాదం చోటు చేసుకుంది. పన్నెడా గ్రామానికి చెందిన ఐదుగురు బాలురు మత్స్యగెడ్డలో ఈత కొట్టేందుకు వెళ్లారు. వీరిలో నలుగురు ప్రమాదవశాత్తు మునిగిపోగా.. మరొకరు బయటకు వచ్చి సహాయం కోసం కేకలు వేశారు. సమీపంలోని మత్స్యకారులు తక్షణమే స్పందించి.. ఒకరిని కాపాడగలిగారు. మిగిలిన ముగ్గురూ మృతి చెందారు. మృతులను హర్షిత్ (12), ప్రదీప్ (11), పాంగి బబులు (10)గా గుర్తించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మన ఊరికి మన ఎమ్మెల్యే ప్రోగ్రాంలో తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్



**పలమనేరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో చివరి రోజున వీకోట మండలంలోని పలు గ్రామాల పంచాయితీలో పలమనేరు మాజీ మంత్రి, శాసనసభ్యులు ఎన్. అమర్నాథరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దపంజాణి మండలంలోని తుర్లపల్లి పంచాయతీకి చెందిన నియోజకవర్గ తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ పగడాల ప్రవీణ్, బాలాజీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

- కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం కోరారు. తమ అర్జీలు పరిష్కారం కాకపోయినా, తమ ఫిర్యాదులకు సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చు నన్నారు. అర్జీదారులు అర్జీలు నమోదు చేసుకోవడానికి మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 13వ తేదీన సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" ఏర్పాటు

- కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



**పుట్టపర్తి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సోమవారం జిల్లాలోని కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం, కదిరి , మడకశిర డివిజన్లకు చెందిన అధికారులు కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తారు. ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టబడుతుంది. ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్‌లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

## విష్ణుప్రియపై క్రిమినల్ కేసు నమోదు చేయండి



**విజయవాడ , ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఇన్‌స్టాగ్రామ్‌లో అర్ధనగ్న వీడియో చూడాలంటే నగదు చెల్లించి సబ్‌స్క్రైబ్ చేసుకోవాలంటూ ప్రచారం చేసుకుంటున్న యాంకర్ విష్ణుప్రియ భీమినేనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్ తదితరులు సూర్యారావుపేటలోని సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు షోల్లో అందరినీ నవ్వించే విష్ణుప్రియ.. కాసులకు కక్కుర్తి పడి అర్ధనగ్న వీడియోలు చేస్తున్నారని విమర్శించారు. ఇతరులకు ఆదర్శంగా నిలవాలి కానీ.. ఇలా ప్రకటనలు చేసి సమాజానికి ఏం సందేశం ఇస్తోందని ఏఐఎస్ఎఫ్ ప్రశ్నించింది. వెంటనే విష్ణుప్రియ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను బ్లాక్ చేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు దీపక్, సిద్దు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా



## కవియాకూబ్‌కు 2025 - సాహితీ పురస్కారం



**పలమనేరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రముఖ రచయిత కవి, జూనియర్ కళాశాల లెక్చరర్ దివంగత కె. శేష పిళ్ళై జ్ఞాపకార్థం అందజేస్తున్న సృజన సాహితీ పురస్కారాన్ని ప్రముఖ కవి, కవిసంగమం నిర్వాహకులు యాకూబ్ కు అందజేస్తున్నట్లు నిర్వాహకులు మిఠాయి యుగంధర్, ఆర్.మాధవ్ జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. జూన్‌లో పలమనేరులో జరిగే సాహితీ కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు చిత్తూరు జిల్లా పలమనేరు రచయితల సంఘం తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి నిర్వాహకులు పలమనేరు బాలాజీ, డి.కుమారస్వామి రెడ్డి, పి.తులసినాథం నాయుడు తెలిపారు. ఎన్నో అవార్డులు గెలుచుకున్న కవి యాకూబ్ కు వారి నిరంతర సృజనను, తెలుగు భాషా సాహిత్య వికాసానికి ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## 12వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలి



**పలమనేరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్రంలోని 13 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు జూలై 2023 నుండి అమలు చేయవలసిన 12 వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి 30 శాతం ఐ.ఆర్ ప్రకటించాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పలమనేరు తాలూకా యూనిట్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు మాట్లాడుతూ.... గత ప్రభుత్వం ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో 7 వేల కోట్లపైగా చెల్లించినందులకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు జనవరి 2019 నుండి సెప్టెంబర్ 2025 వరకు 108 నెలల డి.ఆర్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రి మానవతాదృక్పదంతో పెన్షనర్లకు బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ.హెచ్.ఎస్. కార్డులపై క్యాష్ లెస్ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 15 నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కామిదొడ్డి గంగమ్మ జాతర



**పలమనేరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బైరెడ్డిపల్లి మండలంలోని కామిదొడ్డి గంగమ్మ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ జాతరకు స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఎమ్మెల్యేను ఆహ్వానించి, దర్శనానంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని అందరూ సుఖశాంతులతో ఉండేలా అమ్మవారి కృపాకటాక్షాలు మనపై చూపాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, యువ నాయకులు భువనచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉరుసు పోస్టర్ల ఆవిష్కరణ



**పలమనేరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పట్టణంలోని దండపల్లె రోడ్డులో గల హజరత్ గంజ్ షహీద్ షవాలి జలాలుద్దీన్ బాబా దర్గా 78వ ఉరుసు మహోత్సవ పోస్టర్లను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్న ఉరుసుకు రావాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అందులో భాగంగా ఈ నెల 24 న గంధం, 25, 26 తేదీలల్లో ఖవాలి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు సర్వర్,పర్వీన్, ఏజాస్, ముజీబ్ లతో పాటు పలమనేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు గంగమ్మ ఆలయంలో సంప్రోక్షణ



**పలమనేరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీ తిరుపతి గంగమ్మ జాతర వేడుకల్లో భాగంగా ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమం పసుపు నీళ్లతో శుద్ధి చేయడం జరుగుతుందని గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, పట్టణ కార్యదర్శి గిరిబాబు, గంటవూరు కాలానికి చెందినశ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ డాక్టర్ మురుగన్ గంగమ్మ గుడి కమిటీ మెంబర్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమర్నాథరెడ్డి సహకారంతో ఈ నెల 26వ తేదీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గంగమ్మ గుడి డైరెక్టర్లు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**పలమనేరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్థానిక ఏటీఎం సర్కిల్ వద్ద మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలమనేరు, రూరల్ మండల నాయకుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెంకటే గౌడ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు. అనంతరం కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి, ఎస్ కే ఎస్ జాఫర్, మురళీకృష్ణ, శ్రీనివాసులు రెడ్డి, సోమచంద్రారెడ్డి, మండి సుధా, నరేష్, ముజ్జు, రఘునాథ్, చెంగారెడ్డి, నాగరాజ్, శ్యామ్, శ్యామ్ సుందర్ రాజ్, మహేష్, ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, హైదర్, రవి, జయశంకర్, బాబు, కిషోర్, రెడ్డప్ప రెడ్డి, హరీష్, హేమంత్, హేమంత్ యాదవ్, వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పెంటర్ల సమస్యలు పరిష్కరించాలి



**పలమనేరు , ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తమ సమస్యలు పరిష్కరించాలని కార్పెంటర్లు కోరారు. గంగవరం మండలంలోని దండపల్లి రోడ్డు పక్కన ఒక హాల్‌లో కార్పెంటర్లు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పెంటర్లను ఉద్దేశించి బావా జన్, అశోక్, రమేష్, రాజా, మహేష్ మాట్లాడుతూ... కార్పెంటర్ల సమస్యలను ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామన్నారు. బ్యాంకుల్లో రుణాలు మంజూరు చేస్తే తాము కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, సమస్యలు ఏవైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం లోగోలు క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. కార్పెంటర్ లందరూ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విశ్వకర్మ కార్పెంటర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునియప్ప, రవి, సుబ్రహ్మణ్యం, బ్రహ్మయ్య, లాలు, అబ్దుల్లా, మునెప్ప, మహబూబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలి

### - శ్రీజ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేత రాటకొండ గురుప్రసాద్

**మదనపల్లె, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విద్యార్థులు పాఠశాల దశనుండే సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని శ్రీజ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని నిమ్మనపల్లి రోడ్డు లోని విద్యోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో గ్రాండ్ యాన్యువల్ స్టెమ్ ఎక్స్ పో ఘనంగా నిర్వహించారు.రాటకొండ గురుప్రసాద్, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ ఎక్స్‌పో ప్రారంభించారు. ముందుగా అతిథులకు పాఠశాల కరస్పాండెంట్ పొత్తూరి శ్రీనివాసులు నాయుడు, డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఝాన్సీ లక్ష్మీ స్వాగతం పలికారు. విద్యార్థులు రూపొందించిన రోబోట్ వైజ్ఞానిక ప్రదర్శనలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి ఉపయోగాల గురించి విద్యార్థుల వివరణలను ఆసక్తిగా ఆలకించారు.ఈ సందర్భంగా గురు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక విధానాలపై దృష్టి సారించాలన్నారు. ది రోబోట్ కంపెనీ సహకారంతో విద్యోదయ పాఠశాల యాజమాన్యం స్టెమ్ ఎక్స్ పో ఏర్పాటు ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అద్భుతంగా ఉన్నాయని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఎక్స్ పోలు ఏర్పాటు చేసి మదనపల్లి కీర్తిప్రతిష్టలను జాతీయస్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు . భవిష్యత్తు ఏఐ, రోబోటిక్ రంగాలదేనని ఆయన స్పష్టం చేశారు. శ్రీనివాసులు నాయుడు, ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు సాంకేతిక విద్య, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక స్పృహపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ది రోబోట్ ఈడి కంపెనీతో తాము అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని, దీని ద్వారా ఏఐ, రోబోటిక్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు వివిధ రకాల నమూనాలను రూపొందించడం గర్వకారణమన్నారు. రోబోట్ ఈడి కంపెనీ సిఈఓ జక్రియా మాట్లాడుతూ తమ సంస్థ విద్యోదయ పాఠశాలతో అవగాహన ఒప్పందం చేసుకొని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే విద్యార్థులు ఏఐ,రోబోటిక్ అంశాలపై ఎంతో పట్టు సాధించారని, ఎక్స్ పోలో 51 ప్రాజెక్టులను తయారు చేయడమే ఇందుకు నిదర్శనమని, విద్యోదయ పాఠశాల యజమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ది రోబోట్ ఈడీ కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ బాబీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిట్స్ వర్సిటీ విద్యార్థులకు స్వనాథ్ ఉపకార వేతనాలు

### - వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**మదనపల్లె/ కురబలకోట,ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఏఐసిటిఈ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి),న్యూఢిల్లీ నిర్వహిస్తున్న స్వనాథ్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా ఉపకారవేతనాలు లభించాయని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంపికైన 8 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.50,000 చొప్పున స్కాలర్‌షిప్ పొందడం గర్వకారణమన్నారు. ఆర్థికంగా వెనుకబడినవారు, అనాథలు, కోవిడ్-19 కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారు , వీరమరణం పొందిన సైనికుల పిల్లలకు ఈ పథకం ద్వారా ఉపకారవేతనాలు లభించాయని తెలిపారు. ఉపకారవేతనాలు పొందిన విద్యార్థులను మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ విజయ భాస్కర్ చౌదరి, ప్రో- ఛాన్సలర్ యెన్ ద్వారకానాథ్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల , వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్, సీనియర్ మేనేజర్-స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ అథాహర్ సమీనా మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ లో పేర్వెల్ డే వేడుకలు

### - ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**మదనపల్లె/ కురబలకోట, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఎంబీఏ విభాగం పేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ అటానమస్ మొదటి బ్యాచ్ సక్సెస్ ఫుల్ గా పీజీ కంప్లీట్ అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. టీచింగ్, ప్లేసెమెంట్, అకాడమిక్ లో క్వాలిటీ తీసుకొస్తామని తెలిపారు. పీజీ విద్యార్థులు అన్నివిధాలా కాలేజీకి సహకరించాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సంపాదించి కాలేజీకి రోల్ మోడల్స్ గా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం డీన్ అల్యూమిని డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ పీజీ విద్యార్థులు ఇప్పుడున్న జాబ్ అవకాశాలను బాగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిపార్ట్మెంట్ హెచడి డాక్టర్ జి.ఎల్ మీనా మాట్లాడుతూ విద్యార్థులు పీజీ డిగ్రీతోపాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేటివ్ స్కిల్స్‌లో తమ ప్రతిభని పెంచుకొంటే మంచి ప్యాకేజీ ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఆటల పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.డి.రమణా రెడ్డి, హెచ్డి, డా.జి.ఎల్.మీనా, డీన్ డాక్టర్ శంకర్ నాయక్, అధ్యాపకులు, ఎంబిఏ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వారపు సంత, డైలీ మార్కెట్ బహిరంగ వేలం

**ములకలచెరువు,ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ములకలచెరువు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద వారపు సంత, రోజువారి మార్కెట్లో సుంకం వసూలుకు సోమవారం 13వ తేదీ మూడు గంటలకు బహిరంగ వేలం ప్రకటన నిర్వహిస్తున్నట్లు, ప్రత్యేక అధికారి అధ్యక్షతన ఈ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనదల్చినవారు ముందుగా వారపు సంతకు రూ. 80 వేలు, రోజువారి మార్కెట్ కు రూ.75 వేలు డిపాజిట్ చేసి, సాల్విన్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. ఇదివరలో పంచాయతీ గుత్త సొమ్ము బాకీ ఉన్నవారు, ఇంటి పన్ను నీటి పన్ను, ఇతర పన్నులు బకాయి ఉన్నవారు, క్రిమినల్ కేసులు ఉన్నవారు ఈ వేలంపాటకు అనర్హులని తెలిపారు. వేలంపాట దక్కించుకున్న వారు మూడు రోజులలో మొత్తం నగదును పంచాయతీ కార్యదర్శికి చెల్లించి రసీదు పొందాల్సి ఉంటుందని, వివరాల కోసం పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని కార్యదర్శి తెలిపారు.

## వినాయక నగర్‌లో చోరీ



**ములకలచెరువు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండల కేంద్రంలోని వినాయక నగర్‌లోని ఒక ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ... వినాయక నగర్‌లో నివాసముంటున్న సురేష్ శుక్రవారం కుటుంబ సభ్యులతో మలిగవారిపల్లికి వెళ్ళాడు. ఆదివారం ఉదయం ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడం గమనించిన పక్క ఇళ్ళవారు సురేష్ కు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించారు. ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి 41 గ్రాముల బంగారు, 150 గ్రాముల వెండి, రూ. 80 వేల నగదు దోచుకెళ్లారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. ఫిర్యాదు మేరకు ఇన్ ఛార్జ్ ఎస్ఐ పరమేష్ నాయక్, ఏ ఎస్ ఐ హేమ సుందర్లు చోరీ జరిగిన ఇంటిని సందర్శించి, క్లూస్ టీం ద్వారా సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

## ఫేస్బుక్‌లో యాడ్ చూసి మోసపోయిన "మహిళ"

**పల్నాడు ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పల్నాడు జిల్లా రొంపిచర్లలో ఓ మహిళ ఖీదీలో ప్రకటన చూసి రూ.50 వేలు పైన డబ్బు కట్టి మోసపోయింది. కట్టిన డబ్బుకు రెట్టింపు ఇస్తామని ఓ ఫైనాన్స్ కంపెనీ వారు ఖీదీలో ప్రకటించారు. వారికి ఫోన్ చేసి నిజమని నమ్మింది. స్థానిక ాదీ×లో 4 విడతలుగా రూ.39,400 కట్టింది. ఇంకా కట్టమంటే ఫోన్ పే చేసింది. ఇంట్లో తెలియడంతో గొడవపడ్డారు. డబ్బు చెల్లించాలని కంపెనీకి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వవస్తోంది. మోసపోయానని గ్రహించి ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**మదనపల్లె, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు సోమవారం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం తెలిపారు. అర్జీదారులు కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా మీ కోసం. ఎపి.జిఓవి.ఇన్ వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీల నమోదు, ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ సంప్రదించగలరని తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలియజేశారు.

## హాకీ జూనియర్ బాలికల జట్టు ఎంపిక



**మదనపల్లె, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మదనపల్లె బి టి కాలేజ్ హాకీ గ్రౌండ్‌లో ఆదివారం అన్నమయ్య జిల్లా జూనియర్ బాలికల హాకీ జట్టు సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్ ట్రయల్స్‌కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 32 మంది క్రీడాకారిణులు పాల్గొన్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి శివ ప్రసాద్ తెలిపారు. సెలక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచిన 18 మందిని ఎంపిక చేసి, ఏప్రిల్ 16 నుండి 18 వరకు చిత్తూరులో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో అన్నమయ్య జిల్లా తరఫున పాల్గొననున్నారని తెలిపారు. ఈ సెలక్షన్ ట్రయల్స్‌ను జాయింట్ సెక్రటరీ జలజ, ట్రెజరర్ ప్రసాద్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. శివప్రసాద్, డీఎస్డీఓ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నేషనల్ అంపైర్లు పవన్, దిలీప్, సీనియర్ హాకీ క్రీడాకారులు, వ్యాయామ విద్యా సహాయకులు నరేష్ బాబు, గౌస్ పాల్గొన్నారు.

## మిద్దె పైనుంచి పడి భవన కార్మికుడు మృతి



**మదనపల్లె, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మిద్దె పైనుంచి పడి భవన నిర్మాణ కార్మికుడు మృత్యువాత పడ్డ సంఘటన ఆదివారం మదనపల్లె మండలంలో వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. పొన్నూటిపాళ్యం పంచాయతీ, బెంగళూరు రోడ్డులోని చిప్పిలిలో కాపురం ఉంటున్న వీరభద్ర (55) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తాడు. మిద్దెపై పడుకోవడానికి శనివారం రాత్రి వెళ్ళగా ప్రమాద వశాత్తు కాలుజారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా మారడంతో రుయా కు వెళ్లారు. చికిత్స పొందుతూ ఆదివారం అక్కడ మృతి చెందాడు. ఈ మేరకు తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.

## జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లపై ప్రత్యేక నిఘా

### - ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో ఎస్పీ పి. జగదీష్ క్రికెట్ బెట్టింగ్‌లపై హెచ్చరికలు జారీ చేశారు. ఐపీఎల్‌ను ఆసరాగా తీసుకుని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రూపాల్లో విస్తరించకుండా బెట్టింగ్ ముఠాలను పూర్తిగా అణచివేయడానికి జిల్లా పోలీస్ శాఖ సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో అక్రమ క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నామన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు, డార్క్ వెబ్ కార్యకలాపాలపై సైబర్ బృందాలు నిరంతర నిఘా నిర్వహిస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొన్నా, నిర్వహించినా, ప్రోత్సహించినా జూద చట్టం ప్రకారం... క్రిమినల్ కేసులు నమోదు, అరెస్టులు, బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్, డిజిటల్ పరికరాల స్వాధీనంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయని, ఎవరైనా అక్రమంగా బెట్టింగ్ నిర్వహించినా ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. మీ పరిసరాల్లో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు గమనించినా, ఆన్‌లైన్ ద్వారా జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

## మత్తులో ముంచి.. అంతమొందించి..

**పల్నాడు ఏప్రిల్ 12( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పల్నాడు లాయర్ హత్య కేసులో నిందితుడిని పట్టించిన 'ఫోన్ పే'! లిఈ ఘటన పోలీసుల లోతైన విచారణలో పక్కా ప్లాన్తో జరిగిన హత్యగా తేలింది. వృత్తిరీత్యా న్యాయవాదిగా పనిచేస్తున్న వ్యక్తిని, రక్షణ కల్పించాల్సిన పోలీసు కానిస్టేబులే తన స్నేహితుడితో కలిసి అంతమొందించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది లిపల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో గల యడవల్లి వద్ద గత శుక్రవారం ఏప్రిల్ 10, 2026 న జరిగిన యువ న్యాయవాది శ్రీరామ హరిప్రసాద్ (37) మృతి కేసు ఊహించని మలుపు తిరిగింది. తొలుత రోడ్డు ప్రమాదంగా భావించిన ఈ ఘటన, పోలీసుల లోతైన విచారణలో పక్కా ప్లాన్తో జరిగిన హత్యగా తేలింది. వృత్తిరీత్యా న్యాయవాదిగా పనిచేస్తున్న వ్యక్తిని, రక్షణ కల్పించాల్సిన పోలీసు కానిస్టేబులే తన స్నేహితుడితో కలిసి అంతమొందించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.



# అన్నమయ్య జిల్లా

## అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు

### - జెంస్‌పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి



**మదనపల్లె, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ మై ఫోర్స్ మహేష్ ఆరోపించారు. ఆదివారం పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు బాధ్యతగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారుల తనిఖీలు, సోషల్ ఆడిట్లు పక్కాగా నిర్వహిస్తూ, అత్యంత పారదర్శకంగా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోందని స్పష్టం చేశారు. ఎంతో పారదర్శకంగా ఉండబట్టే సోషల్ ఆడిట్ విభాగంలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో రాష్ట్రం నిలిచిందని తెలిపారు. అధికారులు నాణ్యత ప్రమాణాల లో భాగంగా కట్ చేసిన రోడ్డు ను చూపిస్తూ కొంతమంది వ్యక్తులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సీనియర్ సిటిజన్స్‌కు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన సదస్సు

### - అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యన్, మునిగోపాలకృష్ణ




**మదనపల్లె, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యన్, మునిగోపాలకృష్ణ, కార్యదర్శి నాగరాజు,మహిళా ప్రతినిధి శ్రీమతి సరస్వతి, ఉపాధ్యక్షులు జగన్మోహన్ గారి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కౌన్సిలర్ పూర్ణిమ హాజరై సీనియర్ సిటిజన్స్ కు సైబర్ క్రైమ్స్ పైన అవగాహన సంపూర్ణ కల్పించారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా రిటైర్డ్ డిటి వెంకట రమణ ఆధ్వర్యంలో ట్రెజరర్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఎన్నికల్లో కుమార స్వామి ని అసోసియేషన్ నూతన ట్రెజరర్ గా ఏకగ్రీవంగా ఎన్ను కొన్నారు. ఈ సమావేశంలో స్టేట్ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ ధనలక్ష్మి, ప్రేమ ,జయమ్మ, ఆంధ్ర పెన్షన్ పార్టీ నాయకులు సి ఆర్ శ్రీనివాసులు, తిమ్మయ్య, ద్వారక నాథ్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ అస్లాం భాష పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి మరోసారి సిఎం కావాలి

### - నాగుర్ దర్గాలో ఛాదర్ సమర్పించిన నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని , మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై అల్లాహ్ ఆశీస్సులు వుండాలని వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తమిళనాడు నాగుర్ దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింల పవిత్ర పుణ్య క్షేత్రమైన నాగుర్ దర్గాను ఆదివారం నిస్సార్ అహమ్మద్ సందర్శించి, ఛాదర్ సమర్పించి, చదివింపులు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి జరగాలని, రైతాంగం పడుతున్నా నష్టాల నుంచి గట్టెక్కాలని కోరుకున్నట్లు తెలిపారు.

## గ్రామీణ రైతులకు సి.ఆర్.ఈ ప్రోత్సాహం

### - ప్రకృతి వ్యవసాయం విస్తరణ



**కంభంవారిపల్లి,ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా సి.ఆర్.ఈ (కౌన్సిల్ ఫర్ రూరల్ ఎన్లైటెన్‌మెంట్) సంస్థ విశేష కృషి చేస్తోంది. మంచాలమంద, నడింపల్లి, తూర్పుపల్లి, పడమటిపల్లి, సిబ్బాలవారిపల్లి, చీపాటివారిపల్లి గ్రామాలను ఒక క్లస్టర్‌గా ఎంపిక చేసి, 250 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత సంవత్సరం నుంచి ఈ గ్రామాల రైతులతో సమావేశాలు నిర్వహిస్తూ, శిక్షణా కార్యక్రమాలు , ఎక్స్‌పోజర్ విజిట్స్ ఏర్పాటుచేసి ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంచుతోంది. ఈ కార్యక్రమాల ద్వారా రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, సంప్రదాయ వ్యవసాయ విధానాల నుంచి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేలా ప్రోత్సహిస్తోంది. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు ఖర్చులు తగ్గడం, పంట నాణ్యత మెరుగుపడటం, ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం ఉత్పత్తి చేయగలుగుతారని సి.ఆర్.ఈ ప్రతినిధులు రైతులకు వివరించారు. దీంతో రైతులు కూడా ఈ పద్ధతిపై ఆసక్తి చూపుతూ ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందిస్తున్న ఏ.పి.ఎఫ్ ఫౌండర్ ఏప్రిల్ 9, 10 తేదీలలో ఈ గ్రామాలను సందర్శించి, రైతులతో నేరుగా మాట్లాడి, ప్రాంగణంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల ఉత్సాహాన్ని చూసి, భవిష్యత్తులో మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ రైతులు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బలోపేతం కావడంతో పాటు, పర్యావరణ హిత వ్యవసాయం విస్తరించడానికి ఇది ఒక మంచి అడుగుగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## క్లస్టర్ ఉద్యోగుల సంఘ ఎన్నికలు ఏకగ్రీవం



**పీలేరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా పీలేరు తాలూకా క్లస్టర్ కార్యాలయ ఎన్నికలు జరిగాయి. ప్రతాప్ అధ్యక్షులు, రమణ నాయక్ కార్యదర్శి, ఖాదర్ బాషా ట్రెజరర్, చిన్నప్ప అసోసియేట్ ప్రెసిడెంట్, హసన్ భాష, ఆర్గనైజింగ్ సెక్రటరీ, రెడ్డి ప్రసాద్, మాధవి, నవ కాంత్, ప్రకాష్ కుమార్, మస్తాన్, అరుణ వైస్ ప్రెసిడెంట్, భార్గవి, ప్రమీల కుమారి, ధనంజయమ్మ, రవి, శాంతా, హేమంత్ నాయక్, కుసుమ, యుగంధర్ జాయింట్ సెక్రటరీస్ శకుంతల కవిత చిట్టెమ్మ ఈసీ మెంబర్స్‌గా ఎన్నుకోవడం జరిగినది. గురు ప్రసాద్ చైర్మన్, గంగయ్య గౌడ కన్వీనర్, విద్యాసాగర్, కుసుమ, సుధాకర్, ఉమాశంకర్, రవి, నూరుల్లా, శివరామీ రెడ్డి, హేమంత్ , వివిధ డిపార్ట్‌మెంట్లకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## 59వ ర్యాంకు సాధించిన మూల రాఘవి



**కడప, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వైయస్సార్ కడప జిల్లాకు మూల రాఘవి స్టాఫ్ సెలక్షన్ కమిషన్- కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ (ఎస్ ఎస్ సి సి ఎల్) పరీక్షలో ఆల్ ఇండియా 59 ర్యాంకు సాధించి ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సొంతం చేసుకొంది. దీంతో రాఘవి స్వగ్రామం తుడుమలదిన్నె ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే ఈ ఉద్యోగం సాధించినట్లు తెలిపారు.

## పరీక్షలు తనిఖీ చేసిన కలెక్టర్

**అనంతపురం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో, కె.ఎస్.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో ఆదివారం యుపిఎస్సి నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ 1 , కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ పరీక్షలు 1, 2026ను కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు.

# రోజువారి ఆహారంలో టమోటో జ్యూస్ కూడా తీసుకుంటే బరువు తగ్గుతారు, రోగనిరోధక శక్తి పెరుగుతుంది



కొన్ని రోజుల్లో టమోటా రసం బరువు తగ్గిస్తుంది రోగనిరోధక శక్తి పెరుగుతుంది, పరిశోధనల్లో వెల్లడి. టమోటా రసం సూపర్ ఫుడ్ అంటారు. ఇది పుష్కలంగా విటమిన్లు ఖనిజాలను కలిగి ఉంటుంది. మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి టమోటా రసం ఉత్తమం. టొమాటోస్ వంటగదిలో కనిపించే ప్రధానమైన వాటిలో ఒకటి మరియు తోటలో సులభంగా పండించగల కూరగాయలలో ఇది ఒకటి. ఇటీవలి సంవత్సరాలలో, టమోటా వినియోగం దాని ప్రాసెస్ చేసిన ఉత్పత్తుల వల్ల పెరిగింది, ముఖ్యంగా టమోటా రసం తయారు చేయడం సులభం, మార్కెట్లో సులభంగా లభిస్తుంది శరీరంపై ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ప్రభావాలను కలిగి ఉంటుంది.

టొమాటో జ్యూస్ పోషకమైనది నింపడం కూడా. డైటర్లకు ఇది ఉత్తమమైన పానీయాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, టమోటా రసంలో (మెదడు న్యూరోట్రాన్స్మిటర్లుగా పనిచేసే సహజ అమైనో ఆమ్లం) వంటి అనేక బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయిబీ లైకోపీన్ (టమోటాలు ఎరుపు రంగును ఇచ్చే సహజ వర్ణద్రవ్యం)బీ ఎస్క్యులోసైడ్ ఎ (అనేక ప్రయోజనాలతో కూడిన స్పిరోసోలేన్ స్టెరాయిడ్ గ్లైకోసైడ్), 13-ఆక్సో -9,11-అక్టాడెకాడినోయిక్ ఆమ్లం లేదా 13-ఆక్సో-ఓడిఎ (దీనికి మెటాబోలైట్ పాత్ర ఉంది). తాజా టమోటాలతో పోల్చితే, టొమాటో జ్యూస్ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉందని అధ్యయనం పేర్కొంది, క్యానింగ్ ప్రక్రియ లైకోపీన్ స్థాయిని పెంచుతుంది, 13-ఆక్సో-ఓడిఎ తాజా టమోటా పండ్లలో కాకుండా తాజా టమోటా రసంలో మాత్రమే కనుగొనబడుతుంది. టమోటా రసం తాగడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. ఒకసారి చూడండి. కొలెస్ట్రాల్ నియంత్రణలు కొలెస్ట్రాల్ నియంత్రణలు కొలెస్ట్రాల్ నియంత్రించడంలో టమోటా రసం ముఖ్య పాత్ర పోషిస్తుంది. టమోటా రసం రక్తంలో చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించే ఫైబర్ పుష్కలంగా ఉంది. డయాబెటిస్‌ను నిర్వహిస్తుంది డయాబెటిస్‌కు ప్రధాన ప్రమాద కారకం బకాయం. టొమాటో జ్యూస్, శక్తివంతమైన ఆల్ఫా అగోనిస్ట్‌గా, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించటమే కాకుండా, అధిక గ్లూకోజ్ స్థాయిలను కూడా సహాయపడుతుంది, ఇది డయాబెటిస్ ప్రీ-డయాబెటిక్స్‌లో ఇన్సులిన్ ఇన్సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంటను తగ్గించడానికి సహాయపడుతుంది (డయాబెటిస్ యొక్క ప్రధాన కారణం) అడిపోనెక్టిన్ అడిపోఆర్ హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతుంది, దీని స్థాయిలు తగ్గడం బకాయం-ప్రేరిత మధుమేహాన్ని ప్రేరేపించడానికి ప్రధాన కారణం కావచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది యాంటీఆక్సిడెంట్లు శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయి. టమోటా రసంలో లైకోపీన్ బీటా కెరోటిన్ వంటి బలమైన కెరోటినాయిడ్ల ఉనికి దాని ఇమ్యునో మోడ్యులేటింగ్ ప్రభావానికి బాగా ప్రసిద్ధి చెందింది. కెరోటినాయిడ్లు కణాల విస్తరణ మరియు కణాల భేదంలో పాల్గొన్న అనేక ప్రోటీన్ల యొక్క వ్యక్తీకరణను మార్చగలవు మరియు హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను స్కావెంజింగ్ చేయగలవు. అందువల్ల టమోటా రసం తీసుకోవడం వల్ల శరీరంలో కెరోటినాయిడ్లు పెరుగుతాయి, ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది స్వయం ప్రతిరక్షక రుగ్మతలను నివారించడంలో సహాయపడుతుంది.

సైటోటాక్సిక్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది లైకోపీన్



క్యాన్సర్-నివారణ లక్షణాలను కలిగి ఉంది. ఒక అధ్యయనం ప్రకారం, అమెరికాలో 80 శాతం కంటే ఎక్కువ లైకోపీన్ టమోటా రసం ఇతర టమోటా ఉత్పత్తుల నుండి వస్తుంది ఈ టమోటా ఉత్పత్తుల వినియోగం వల్ల ఊపిరితిత్తులు, కడుపు, రొమ్ము ప్రోస్టేట్ వంటి వివిధ రకాల క్యాన్సర్ రకాలను తగ్గిస్తుంది. లైకోపీన్, బలమైన యాంటీఆక్సిడెంట్ కావడం వల్ల శరీరంలో స్వేచ్ఛా రాశులను తొలగించడానికి సహాయపడుతుంది తద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించవచ్చు లేదా దాని పురోగతిని తగ్గించడంలో సహాయపడుతుంది.

టొమాటో జ్యూస్ వినియోగం గుండె జబ్బులు వంటి తాపజనక సంక్రమించని దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అవసరమైన విటమిన్లు (విటమిన్ సి వంటివి) మరియు ఫినోలిక్ ఆమ్లాలతో పాటు రసంలో లైకోపీన్ (50.4 మి.గ్రా) ఉండటం, గుండె జబ్బులకు ప్రమాద కారకాలు అయిన కొలెస్ట్రాల్ గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడం వంటి శరీర పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. టొమాటో జ్యూస్ తాగడం బరువు తగ్గించడానికి సరళమైన మార్గాలలో ఒకటి. ఒక అధ్యయనం ప్రకారం, టమోటా రసం తాపజనక సైటోకిన్‌లను తగ్గించడంలో సహాయపడుతుంది, దీని అధిక సాంద్రత ఊబకాయం లేదా శరీర బరువు, కొవ్వు ద్రవ్యరాశి, కండర ద్రవ్యరాశి నడుము చుట్టుకొలతతో పెరుగుతుంది. అలాగే, రసంలో కేలరీలు, నింపడం తక్కువగా ఉంటుంది మరియు తద్వారా బరువును ఆరోగ్యకరమైన రీతిలో నిర్వహించడానికి సహాయపడుతుంది.

నిరాశ , ఆందోళనకు చికిత్స చేస్తుంది టమోటా రసంలో లైకోపీన్, అధిక స్థాయిలో ఉన్నాయి. ఈ రెండు సమ్మేళనాలు ముఖ్యంగా రుతుక్రమం ఆగిన మహిళల్లో నిరాశ, ఆందోళన మరియు మూడ్ స్వింగ్స్ వంటి అనేక మానసిక లక్షణాలను తగ్గించడానికి ప్రసిద్ధి చెందాయి. ఒక అధ్యయనం ప్రకారం, మెదడు న్యూరోట్రాన్స్మిటర్లలో అసమతుల్యత అనేక మానసిక రుగ్మతలకు కారణమవుతుంది. లైకోపీన్ నాడీ ప్రసారానికి సహాయపడటంతో, టమోటా రసం వంటి ఆహార వనరుల ద్వారా వాటి మొత్తంలో పెరుగుదల అనేక మానసిక ఆరోగ్య రుగ్మతలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది.

మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచుతుంది శరీరం యొక్క అనేక ఇతర విధులకు మద్దతు ఇచ్చే సెల్యులార్ ఫంక్షన్లకు హైడ్రేటెడ్ గా ఉండటం చాలా ముఖ్యం. టొమాటో రసం నీటిలో అధికంగా ఉన్నందున (100 గ్రాముకు 94.5 గ్రా) హైడ్రేషన్ యొక్క అద్భుతమైన వనరుగా పరిగణించబడుతుంది. అందువల్ల, రసం తీసుకోవడం శరీరం యొక్క ఎలక్ట్రోలైట్లను నిర్వహించడానికి సహాయపడుతుంది, మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచుతుంది, నిర్జలీకరణం వంటి సంబంధిత వ్యాధులను నివారిస్తుంది.

బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించవచ్చు రుతుక్రమం ఆగిపోయిన స్త్రీలు బోలు ఎముకల వ్యాధి వంటి ఎముక సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఒక అధ్యయనం ప్రకారం, టమోటా రసంలో సమృద్ధిగా లభించే లైకోపీన్, ఎముక పునశ్శోషణ మార్కర్ ఎన్-టెలోపెప్టైడ్ (ఎన్‌టిఎక్స్) దాని యాంటీఆక్సిడెంట్ సామర్థ్యం కారణంగా ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

యాంటీ ఏజింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది టమోటా రసంలో కెరోటినాయిడ్లు ఉన్నాయి, ఇవి సహజ యాంటీ ఏజింగ్ సమ్మేళనం. రోజువారీ ఆహారంలో టమోటా రసాన్ని చేర్చడం వలన ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే కణాలకు నష్టం జరగకుండా కణాల పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది, ఇది వృద్ధాప్యం మందగించడానికి అవసరం. మొటిమలు, మొటిమలు పొడి చర్మం వంటి అనేక చర్మ సమస్యలకు చికిత్స చేయడానికి కూడా ఈ రసం సహాయపడుతుంది.

## వర్షాకాలంలో కాంతివంతమైన ముఖం మీ సొంతం కావాలంటే.. బంతిపూలను ఇలా వాడండి



వర్షాకాలంలో వాతావరణం చల్లగా, సరదాగా, రొమాంటిక్ గా ఉంటుంది. అయితే వర్షాకాలంలో అందంతో పాటు కాస్త చిరాకుగా ఉంటుంది. ఈ సమయంలో ఎక్కడికైనా వెళ్లాలంటే గొడుగు, రెయిన్ కోట్ తో పాటు మాస్క్ తప్పనిసరి. ఈ సమయంలో మనం వేసుకున్న మంచి డ్రస్ తో పాటు.. మేకప్ మొత్తం పాడవుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలో అందాన్ని మరింత పెంచుకోవడానికి కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. దీన్ని వాడటం వల్ల ఫ్రెష్ గా, అందంగా, కనిపిస్తారు. ఇంతకీ అదేంటంటే ముద్దబంతి. దీన్ని వాడటం వల్ల అందమే కాదు.. ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ఎందుకంటే దీంట్లో సహజ సిద్ధంగా యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ సుగుణాలు మీ చర్మానికి చక్కని క్లెన్సింగ్ లాగా పని చేస్తాయి. బంతిపువ్వుతో మీ అందాన్ని ఎలా పెంచుకోవచ్చు.. ఆరోగ్యానికి ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం... ఈ ఆహారాన్ని ఒక నెల పాటు తింటే, జుట్టు బాగా వేగంగా పెరుగుతుంది... బంతి పూలు.. బంతి పూలు.. మన దేశంలో ఏదైనా పండుగ, పెళ్లితో పాటు ఏ శుభకార్యమైనా తప్పనిసరిగా ఉండేది పువ్వులు. పసుపురంగులో ఉండే బంతిపూలు మనల్ని ఎంతగానో ఆకట్టుకుంటాయి. దీంట్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఇది వాడటం వల్ల మీ ముఖంపై తేమ, నూనె వంటివి కనిపించకుండా ఫ్రెష్ గా కనిపించే అవకాశం ఉంటుంది. వెడ్డింగ్ ఫ్లవర్.. వెడ్డింగ్ ఫ్లవర్.. ముద్ద బంతి పూలను పెళ్లిళ్లలో ఎక్కువగా వాడతారు. అందుకే దీన్ని వెడ్డింగ్ ఫ్లవర్ అని కూడా పిలుస్తుంటారు. మెహందీ ఫంక్షన్ లో వధువుకు ముద్దబంతి అలంకారం.. మరింత వన్నె తెస్తుంది. ఇది అందం కోసమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ఇందులోని సహజంగా యాంటీ బాక్టీరియల్ లక్షణాలు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ సుగుణాలు మీ చర్మానికి మంచి క్లెన్సింగ్ లాగా పని చేస్తాయి. దీన్ని ఎలా వాడాలంటే.. దీన్ని ఎలా వాడాలంటే.. బంతి పూలను నీటిలో మరగించి, ఆ నీటిని చల్లార్చి, వడకట్టి వాటితో మీ ఫేసును శుభ్రంగా కడుక్కోవాలి. ఇది మీ ఫేసుకు సహజ సిద్ధంగా టోనర్ లాగా బాగా పని చేస్తుంది. దీన్ని వాడిన తర్వాత ఫేస్ క్రీం కూడా రాసుకోవాల్సిన అవసరం లేదు. మరకలు తొలగిం చుకోవచ్చు.. మరకలు తొలగించుకోవచ్చు.. బంతి పూలతో ఫేస్



మాస్క్ చేసుకోవడం వల్ల మొహం మీది మచ్చలు, మరకలు సులభంగా తొలగించుకోవచ్చు. దీంతో మీ చర్మం వాతావరణానికి తగినట్లుగా మీ చర్మం కూడా అందంగా కనిపించే వీలుంటుంది. ఇలా మేకప్ చేసుకుంటే మీ చర్మంపై నూనె లేకుండా చూసుకోవచ్చు. దీన్ని పగలు, రాత్రి ఏ సమయానికైనా ఉత్తమమైన పద్ధతి అని చెప్పుకోవచ్చు. తెల్ల జుట్టు చాలా త్వరగా రాకుండా ఉండటానికి .. మీరు దీన్ని అనుసరించవచ్చు..! ఎలా తయారు చేసుకోవాలంటే.. ఎలా తయారు చేసుకోవాలంటే.. ముందుగా కొన్ని బంతిపూలను తీసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి లేదా రోట్లో వేసి మెత్తటి పేస్టులా తయారు చేయాలి. దీనికి ఓ స్పూన్ ఆలివ్ ఆయిల్ కలపాలి. దీని వల్ల పేస్ట్ తొందరగా పాడవ్వకుండా ఉంటుంది. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఓ గ్లాస్ జార్ లో తీసుకుని జాగ్రత్తగా నిల్వ ఉంచుకుంటే నాలుగైదు రోజుల వరకు వాడుకోవచ్చు. నెలరోజుల పాటు.. నెలరోజుల పాటు.. ఈ మిశ్రమాన్ని మీ ఫేస్ పై అప్లై చేసి ఆరిపోయాక దాన్ని చల్లని నీటితో కడిగేయాలి. ఇలా మీరు ఒక్క నెలరోజుల పాటు రెగ్యులర్ గా చేస్తే మంచి ఫలితం ఉంటుంది. కాంతివంతమైన చర్మం.. కాంతివంతమైన చర్మం.. ఒక కప్పు మంచినీటిలో కొన్ని బంతిపూల రెక్కలు వేసి.. ఓ ఐదు నిమిషాల పాటు మరిగించాలి. తర్వాత ఈ నీటిని చల్లార్చి, వడకట్టి తాగితే.. కాంతివంతమైన చర్మం మీ సొంతమవుతుంది..

# జామపండు, జామ ఆకు మధుమేహాన్ని నయం చేయగలదు

## - ఆరోగ్యాన్ని కాపాడుతుంది ఇది మంచి ఆలోచన



సహజంగా కొన్ని రకాల పండ్లు సీజనల్‌గా పండుతుంటాయి. అయితే యూనివర్స్ పండుగా సంవత్సర మొత్తం మనకు కనబడే పండు జామ పండు. జామకాయలో అనేక ఔషధ మరియు ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఈ సూపర్ ఫ్రూట్ ప్రయోజనాల్లో ఒకటి డయాబెటిస్ నిర్వహణ మరియు నివారణలో ప్రయోజనకరంగా ఉండే యాంటీ డయాబెటిక్ ప్రభావం కలిగి ఉంటుంది.

జామకాయ పండు మాత్రమే కాదు, దాని ఆకులు హైపోగ్లైసీమిక్ లేదా గ్లూకోజ్-తగ్గించే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర, శరీర కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి అనేక విధాలుగా ఉపయోగిస్తారు.

ఈ వ్యాసంలో, జామపండు (పండు,ఆకులు రెండూ), డయాబెటిస్ మధ్య అనుబంధాన్ని చర్చిస్తాము. పరిశీలించండి. ఈ తీపి,రుచికరమైన పండ్లను మీ డయాబెటిస్ భోజనంలో చేర్చడం మర్చిపోవద్దు.

**జామకాయలో న్యూట్రిషన్లు (పండు మరియు ఆకులు)**

జామకాయలో అధిక మొత్తంలో ఆస్కార్బిక్ ఆమ్లం ఉంటుంది, అంటే 100 గ్రాముకు 50-300 మి.గ్రా. ఇందులో బీటా కెరోటిన్, లైకోపీన్, లుటీన్, గామా కెరోటిన్, బీటా-క్రిప్టోక్సంతిన్, క్రిప్టో ఫ్లావిన్, రూబిక్సంతిన్ మరియు నియోక్రోమ్ వంటి అనేక కెరోటినాయిడ్లు (ఒక రకమైన యాంటీఆక్సిడెంట్లు) ఉన్నాయి.

ఆంథోసైనిన్స్, మైరిసెటిన్ ,ఎలాజిక్ ఆమ్లం వంటి ఫినోలిక్ సమ్మేళనాలు జామ పండ్లలో అధిక మొత్తంలో ఉన్నాయి, వీటిలో డైటరీ ఫైబర్ , ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం వంటి కొన్ని ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి.

జామ ఆకులు అనేక సూక్ష్మ, స్థూల పోషకాలు, బయోయాక్టివ్ సమ్మేళనాల గొప్ప వనరులు. జామ ఆకులలో 18.53 శాతం ప్రోటీన్, 103 మి.గ్రా విటమిన్ సి, 1717 మి.గ్రా గాలిక్ ఆమ్లం ఉన్నట్లు ఒక అధ్యయనం వెల్లడించింది.

జామ ఆకులలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు క్వెర్సెటిన్, ఫ్లేవనాయిడ్లు, గల్లిక్ ఆమ్లం, కెఫిక్ ఆమ్లం, ఫెర్యులిక్ ఆమ్లం, కాటెచిన్, కెంఫ్ఫెరోల్, ఎపికాటెచిన్, హైపెరిన్లతో పాటు పాలిసాకరైడ్లు, ప్రోటీన్లను కలిగి ఉంటాయి.

రోజువారి ఆహారంలో టమోటో జ్యూస్ కూడా తీసుకుంటే బరువు తగ్గుతారు, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోజువారి ఆహారంలో టమోటో జ్యూస్ కూడా తీసుకుంటే బరువు తగ్గుతారు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**జామపండ్లు , డయాబెటిస్**



అనేక అధ్యయనాలు రోజువారీ పండ్ల వినియోగం డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని చూపించాయి. ఒక అధ్యయనం డయాబెటిస్ ఉన్నవారిలో జామకాయ రక్తంలో చక్కెరను తగ్గించడం గురించి, వారి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంతో పాటు గుండె జబ్బులు వంటి డయాబెటిస్ సంబంధిత సమస్యలకు ప్రధాన కారణం.

జామకాయ (పై తొక్క లేకుండా) గ్లూకోజ్ స్థాయిని నిర్వహించడానికి సహాయపడుతుంది:

యువతలో డయాబెటిస్‌ను నివారించడానికి దీన్ని రోజువారీ డైట్‌లో చేర్చుకుంటే సరిపోతుంది ...!యువతలో డయాబెటిస్‌ను నివారించడానికి దీన్ని రోజువారీ డైట్‌లో చేర్చుకుంటే సరిపోతుంది ...!

**అధిక ఫైబర్ కంటెంట్**

జామకాయ గుజ్జులో అధిక మొత్తంలో పెక్టిన్ (ఒక రకమైన డైటరీ ఫైబర్) ఉంటుంది, ఇది ప్రేగుల ద్వారా గ్లూకోజ్ గ్రహించడాన్ని ఆలస్యం చేస్తుంది, తద్వారా శరీరంలో చక్కెర పెరుగుదల లేదు. ఇది గ్లూకోస్ టాలరెన్స్ మెరుగుపరచడానికి, డయాబెటిస్ ప్రమాదాన్ని నివారించడానికి లేదా పరిస్థితిని నిర్వహించడానికి సహాయపడుతుంది.

వర్షాకాలం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కష్టమైన సమయం ఈ విషయాలను నిర్లక్ష్యం చేయకూడదువర్షాకాలం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కష్టమైన సమయం ఈ విషయాలను నిర్లక్ష్యం చేయకూడదు.

**ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి**

జామకాయలో ఫ్లేవనాయిడ్ గ్లైకోసైడ్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ చర్యలతో కూడిన సమ్మేళనాలు. జామ పండ్లలోని కొన్ని ముఖ్యమైన యాంటీ-డయాబెటిక్ ఫ్లేవనాయిడ్లు స్ట్రిక్టినిన్, ఐసోస్ట్రిక్టినిన్ మరియు పెడున్‌కులాగిన్, ఇవి శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు ప్యాంక్రియాటిక్ కణాలను ఫ్రీ రాడికల్స్ దెబ్బ తినకుండా నిరోధించడంలో సహాయపడతాయి. తద్వారా ఇన్సులిన్ ఉత్పత్తి,పనితీరు మెరుగుపడుతుంది. అలాగే, పండ్లలోని టానిక్ , గాలిక్ యాసిడ్ యాంటీ గ్లైకేషన్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది, ఇది వాస్కులర్ సమస్యల ప్రమాదాన్ని నివారించడంలో సహాయపడుతుంది

**మెగ్నీషియం గొప్ప మూలం**

పచ్చి జామకాయలో పండిన రూపాలతో పోలిస్తే మెగ్నీషియం అధిక స్థాయిలో ఉంటుంది. యుఎస్‌డిఎ ప్రకారం, 100 గ్రా జామకాయలో 22 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. ఖనిజ మెగ్నీషియం ఇన్సులిన్‌ను నియంత్రించడంలో పరిధీయ కణజాలాలు, గుండె కణజాలాలు, అస్థిపంజర కణజాలం, కొవ్వు కణజాలంలోకి ప్రవేశించడానికి వీలు కల్పించడంలో గొప్ప పాత్ర పోషిస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర తగ్గుతుంది తద్వారా మధుమేహాన్ని నిర్వహిస్తుంది. మెగ్నీషియం తక్కువగా తీసుకోవడం డయాబెటిస్ ప్రమాదం లేదా దాని సమస్యలతో సంబంధం కలిగి ఉంటుంది.

**గమనిక:** కొన్ని అధ్యయనాలు పై తొక్క లేని జామకాయను పీల్ తో జామకాయతో పోల్చితే డయాబెటిస్ ను నిర్వహించడానికి మరింత



ప్రభావవంతంగా ఉంటుందని చెబుతున్నాయి. అలాగే, పండిన జామకాయతో పోలిస్తే పచ్చిజామకాయ ప్రభావవంతంగా ఉంటుంది.

**జామకాయ ఆకులు, డయాబెటిస్**

జామకాయ ఆకులను ప్రపంచవ్యాప్తంగా అనేక ఉపఉష్ణమండల ప్రాంతాల్లో జానపద ఔషధంగా ఉపయోగిస్తారు. జామ ఆకుల ప్రాథమిక ప్రయోజనాల్లో ఒకటి డయాబెటిస్ నిర్వహణ. జామ ఆకులు డయాబెటిక్ వ్యతిరేక ప్రభావాన్ని కలిగి ఉన్నప్పటికీ మధుమేహం ఉన్నవారికి సురక్షితమైనవిగా, ప్రభావవంతంగా పరిగణించబడుతున్నప్పటికీ, ఈ ప్రకటనను నిరూపించడానికి మరిన్ని ఆధారాలతో ఈ ప్రాంతంలో పరిశోధనలు కొనసాగుతున్నాయి.

**భోజనం తరువాత గ్లూకోజ్పెరుగుదలను తగ్గిస్తుంది**

జామ ఆకులను వేడి నీటిలో వేసి ఉడికించి ఈ నీటిని తయారుచేసిన జామఆకు టీ లో ఎలాజిక్ ఆమ్లం, సైనడిన్, ఇతర పాలీఫెనా ల్స్‌తో కూడి ఉంటుంది. వినియోగం తరువాత, ఇది డయాబెటిస్ నిర్వహణలో ప్రయోజనకరంగా ఉండే ఉపవాసం రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడంతో పాటు, పోస్ట్‌ప్రాండియల్ లేదా భోజనం తర్వాత రక్తంలో చక్కెరను 37.8 శాతం తగ్గిస్తుంది.

**డయాబెటిస్ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది**

కొన్ని అధ్యయనాలు 5-7 వారాల పాటు జామ ఆకు టీ తీసుకోవడం ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరచడానికి, నెఫ్రోపతి, ఊబకాయం వంటి డయాబెటిస్ సమస్యల పురోగతిని తగ్గించటానికి సహాయపడుతుందని చెబుతున్నాయి.

**కాలేయం, మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది**

జామ ఆకుల దీర్ఘకాలిక వినియోగం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది, కణాలు గ్లూకోజ్ వినియోగం, కాలేయం, మూత్రపిండాల పనితీరును పెంచుతుంది, శరీరంలో అధిక గ్లూకోజ్ కారణంగా దీని పనితీరు క్షీణిస్తుంది.

**జామకాయను తినడానికి ఉత్తమ సమయాలు**

గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడానికి ప్రతి భోజనం తర్వాత జామకాయ టీ తినాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు జామ పండ్లను తీసుకుంటుంటే, ఖాళీ కడుపుతో తినకండి, ఎందుకంటే ఇది ఆమ్ల స్వభావం కలిగి ఉంటుంది. కడుపులో ఆమ్ల ఉత్పత్తిని పెంచుతుంది. అందువల్ల, జామకాయ తినడానికి ఉత్తమ సమయం భోజనాల మధ్య ఉంటుంది. జామకాయ రసం భోజనంతో తాగడం కూడా ఉత్తమం.

**గమనిక:** డయాబెటిస్ ఉన్న గర్భిణీ స్త్రీలు వైద్య నిపుణుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే జామ టీ తీసుకోవాలి.

**నిర్ధారణ**

దాని సీజన్ ముగిసేలోపు జామకాయను ఆస్వాదించండి, దాని అద్భుతమైన పోషక ప్రయోజనాలను పొందండి.

## ఆ కమెడియన్ కోసం వెతుకుతున్న మెగా ఫ్యాన్స్




జనాలను నవ్వించడం కోసం సెలబ్రెటీల వ్యక్తిగత జీవితాల్లోకి దూరితే.. పరిణామాలు ఎలా ఉంటాయో చెప్పడానికి ఈ ఉదంతం ఉదాహరణ. హైదరాబాద్‌కు చెందిన స్టాండప్ కమెడియన్ అనుదీప్ కటికాల.. ఇటీవల ఒక షోలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారమే రేపాయి. మెగా బ్రదర్ నాగబాబు తనయురాలైన కొణిదెల నిహారిక.. విడాకులు తీసుకునే సందర్భంలో, తమ కుటుంబంలో డైవర్స్ తీసుకోవడంలో ఎంతో అనుభవమున్న పవన్ కళ్యాణ్ సలహా తీసుకున్నట్లు చెబుతూ ఒక షోలో కామెడీ పండించడానికి ట్రై చేశాడు అనుదీప్.

అతడి కామెంట్స్ చూస్తే ఎవ్వరికైనా టూమచ్ అనిపించక మానవు. నవ్వించడం కోసం మరీ ఈ స్థాయికి దిగజారిపోవాలా అంటూ అనుదీప్ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇక మెగా ఫ్యాన్స్ అయితే ఈ వీడియోలు చూసి తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో అనుదీప్‌ను ఆటాడేసుకుంటున్నారు అభిమానులు. ఐతే ఆన్ లైన్ ట్రోలింగ్‌తో సరిపెట్టకుండా.. కొందరు అభిమానులు అనుదీప్ స్టాండప్ కామెడీ షోలు నిర్వహించే చోటుకు వెళ్లిపోయారు. అనుదీప్ ది స్ట్రీట్ కామెడీ క్లబ్‌లో షోలు చేస్తుంటాడని తెలుసుకుని అక్కడికి.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉడే మెగా అభిమానుల గ్యాంగ్ వెళ్లింది. అక్కడో కమెడియన్ షో చేస్తుంటే ఆడిటోరియంలోకి వెళ్లి.. అనుదీప్ కోసం ఆరా తీసింది. అతను రాలేదని తెలిసి ఫ్యాన్స్ తనపై బూతుల వర్షం కురిపించారు. పద్ధతిగా కామెడీలు చేసుకోకుండా పర్సనల్స్‌లోకి వస్తారా అంటూ అభిమానులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనుదీప్ ఇక్కడికి రావాలని అరుస్తూ అతణ్ని బండ బూతులు తిట్టారు. అభిమానుల అగ్రహం చూస్తుంటే.. అనుదీప్ దొరికితే వీళ్లేం చేస్తారో అనిపించకుండా ఉండదు. అనుదీప్ వ్యాఖ్యల విషయంలో అభ్యంతరాలుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, కేసులు పెట్టాలని సూచించగా.. ముందు అతను బయటికి వస్తే తన సంగతి చూస్తామంటూ అభిమానులు హెచ్చరించారు.

# సర్దార్ 2 ఎందుకు రావడం లేదు





తెలుగులోనూ మంచి గుర్తింపు ఉన్న తమిళ నటుడు కార్తీ ఫిల్మోగ్రఫీలో సర్దార్ సినిమాది ప్రత్యేక స్థానం. నాలుగేళ్ళ క్రితం 2022లో వచ్చిన మొదటి భాగం కోలీవుడ్ లో సూపర్ హిట్ కాగా టాలీవుడ్ లో కమర్షియల్ గా వర్కౌట్ అయ్యింది. ఇందులో రెండు షేడ్స్ లో కార్తీ ఇచ్చిన పెర్ఫార్మన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పటి నుంచే దీనికి సీక్వెల్ కావాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దర్శకుడు మిత్రన్ దానికి అనుగుణంగా ఓపెన్ క్లైమాక్స్ పెట్టి పార్ట్ 2కి లీడ్ ఇచ్చి వదిలేశారు. కట్ చేస్తే మొన్నటి ఏడాదే సర్దార్ 2 షూటింగ్ మొదలైపోయి దాదాపు ఫినిషింగ్ స్టేజికి వచ్చేసింది. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే 2025 దీపావళికి రిలీజ్ కావాల్సి ఉంది. కానీ జరగలేదు. మార్చిలో మైసూర్ లో ఒక ఫైట్ షూట్ చేస్తుండగా కార్తీ కాలికి గాయం తగిలి బ్రేక్ వేశారు. తర్వాత స్టంట్ మ్యాన్ ఏలుమలై ఒక ఛేజ్ తీస్తుండగా చనిపోవడంతో మళ్ళీ బ్రేక్ పడింది. ఇలా రకరకాల వాయిదాలు తీసుకుంటూ సర్దార్ 2 వార్తల్లో నలుగుతూనే ఉంది. ఇప్పుడు కూడా క్లారిటీ లేదు. మాళవిక మోహనన్, ఆషిక రంగనాథ్ హీరోయిన్లు నటించిన ఈ స్పై డ్రామాలో ఎస్జె సూర్య మెయిన్ విలన్ గా నటించారు. అజర్ బైజాన్, బ్యాంకాక్, కజకస్తాన్ లాంటి ప్రాంతాల్లో భారీ ఎత్తున యాక్షన్ ఎపిసోడ్లు తీశారు. ఇంతా జరిగి రిలీజ్ విషయంలో ఏర్పడ్డ సందిగ్ధత ఫ్యాన్స్ ని కలవరపెడుతోంది. ఖైదీ 2 మీద ఎంత క్రేజ్ ఉందో దానికి మిన్నగా సర్దార్ 2 వచ్చిందని, కానీ ప్రొడక్షన్ ఇష్యూస్ ని సరిగా హ్యాండిల్ చేయకపోవడం వల్ల లేట్ అవుతోందని చెన్నై టాక్. అన్నయ్య సూర్యతో క్లాష్ కాకుండా సర్దార్ 2 విడుదలని ప్లాన్ చేస్తున్నారు. సూర్య రెండు కొత్త రిలీజులు వీరభద్రుడు, విశ్వనాథ్ అండ్ సన్స్ కేవలం మూడు నెలల గ్యాప్ లో థియేటర్లలో అడుగు పెట్టనున్నాయి. ఆ తర్వాతే కార్తీ సర్దార్ 2 రంగంలోకి దిగుతుంది. కార్తీ భారీ కంబ్యాక్ కోసం ఎదురు చూస్తున్నాడు. అన్నగారు వస్తారు దారుణంగా డిజాస్టర్ కావడం ఊహించలేకపోయాడు. క్యామియో చేసిన కంగువ కూడా పోయింది. సో ఇప్పుడు ఆశలన్నీ సర్దార్ 2 మీదే ఉన్నాయి. అవి తీరాలనే ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# ఎన్టీఆర్ నీల్ ఏం ఇవ్వబోతున్నారు



మే 20 జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు రానుంది. అభిమానులు మాములు ఎగ్జైట్ మెంట్ తో లేరు. ఏదో స్పెషల్ కంటెంట్ వస్తుందని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా టీజర్ లాంటిది వదిలితే సోషల్ మీడియా షేక్ అయిపోతుందని వాళ్ళ నమ్మకం. కానీ ఇన్ సైడ్ టాక్ ప్రకారం తారక్ బర్త్ డేకి ఎలాంటి వీడియో రాకపోవచ్చు. టైటిల్ రివీల్ లేదా ఒక పవర్ ఫుల్ పోస్టర్ లాంటిది వదిలి అక్కడితో సర్దుకోమనొచ్చని వినికిడి. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇది జరిగితే ఫ్యాన్స్ నిరాశ పడతారు. ఎందుకంటే అసలు సినిమా విడుదలే జూన్ లో ఉంటుందని గతంలో ప్రకటించారు. అలాంటిది ఇప్పుడు కనీసం టీజర్ ఇవ్వకపోవడం అంటే ప్లానింగ్ లోపమనే తెలుస్తుంది. అయితే జోర్డాన్ లో షూట్ చేస్తున్నప్పుడు కలిగిన అవాంతరాలు, టోవినో థామస్ తప్పుకున్నాక మరో ఆర్టిస్టుని రీ ప్లేస్ చేయడంలో జరిగిన ఆలస్యం లాంటి కారణాలు ఎప్పటికప్పుడు స్పీడ్ బ్రేకర్స్ లా మారిపోయాయి. అందుకే ఈ తిప్పలు. సో ఎందుకైనా మంచిది ఫ్యాన్స్ అన్నింటికీ ప్రిపేరయ్యి ఉండటం మంచిది. ఈ లెక్కన సినిమా రిలీజ్ ఎప్పుడనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ మాత్రం తనను ఒత్తిడి చేయొద్దని, డెడ్ లైన్స్ పెట్టుకుని చేయడం తన పద్ధతి కాదని ముందే తేల్చి చెప్పడంతో మైత్రి మేకర్స్ సైతం ఏం చెప్పలేకపోతున్నారని టాక్. ఇలా అయితే దసరా దీపావళి కూడా మిస్ అయ్యేలా ఉంది. 2027 సంక్రాంతి అనుకుంటే మాత్రం పోటీ రసవత్తరంగా మారుతుంది. డ్రాగన్ టైటిల్ లాక్ చేశారా లేదానేది కూడా ఇంకా ఖరారు చేయలేదు. ఆల్రెడీ ఈ పేరుతో గత ఏడాది ప్రదీప్ రంగనాథన్ సినిమా వచ్చింది కాబట్టి వేరే పేరు కోసం నీల్ తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు సమాచారం. మూవీలో తారక్ పేరునే పెట్టాలనే ప్రతిపాదనని సీరియస్ గా చూస్తున్నారట. మరి మే 20కి అది క్లారిటీ ఇస్తారో లేదో చూడాలి. దేవర తర్వాత ఏడాదికి పైగా గ్యాప్ రావడం, వార్ 2 డిజాస్టర్ కావడం లాంటివి జరగడంతో అభిమానుల ఆశలన్నీ నీల్ మీదే ఉన్నాయి.




## అఖిల్ అభిమానులు ఈసారి ఒప్పుకోరు



షూటింగ్ ఆలస్యాలు, రిలీజ్ వాయిదాల తర్వాత ఎట్టకేలకు జూన్ 26 విడుదల తేదీని లెనిన్ లాక్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఒకేసారి మే నుంచి అంత దూరం వెళ్లిపోవడం అభిమానులు ఇష్టం లేకపోయినా బెస్ట్ అవుట్ పుట్ వస్తే చాలులెమ్మని సైలెంట్ అయ్యారు. కాకపోతే పోస్ట్ పోన్ కారణంగా పెద్దిని చూపించడమే అంతగా సింక్ కాలేదు. ఇదిలా ఉండగా పెద్ది కొత్త డేట్ మీద యూనిట్ మల్లగుల్లాలు పడుతోంది. రెండు ఆప్షన్లు సీరియస్ గా పరిశీలిస్తున్నారట. మొదటిది జూన్ 4. అదే రోజు యష్ టాక్సిక్ వస్తోంది. మాట మీద ఉంటుందా లేదానే దాని మీద ఇంకా క్లారిటీ లేదు. అఫీషియల్ గా అయితే ప్రకటించారు. నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రస్తుతం బోలెడు సమస్యలు ఎదురుకుంటోంది. జన నాయకుడు సెన్సారే పెద్ద తలనెప్పి అనుకుంటే హెచ్డీ క్వాలిటీతో మూవీ పైరసీ కావడం కోలీవుడ్ లోనే కాదు మొత్తం అన్ని పరిశ్రమల్లో కలకలం రేపింది. సో ఇవన్నీ దాటుకుని జన నాయకుడు రిలీజ్ చేసి ఆపై టాక్సిక్ పనులు చూడాల్సి ఉంటుంది. బెంగళూరు టాక్ ప్రకారం టాక్సిక్ ఈసారి చెప్పిన తేదీకి వస్తుంది. అదే జరిగిన పక్షంలో పెద్ది జూన్ 25 లేదా 26 ఎంచుకోవాలి. కానీ ఆల్రెడీ లెనిన్ ఉన్నాడు కాబట్టి పెద్ది జూలైకు వెళ్లే ఆలోచన చేస్తుందా అంటే అనుమానమే. లేదూ మాకు అదే తేదీ కావాలంటే అఖిల్ తప్పుకోవాల్సి ఉంటుంది. రామ్ చరణ్, మైత్రి మేకర్స్ తో లెనిన్ నిర్మాతలు నాగార్జున, నాగవంశీకున్న సత్సంబంధాలు చూసుకుంటే రెండు పరస్పరం క్లాష్ కావడం అసాధ్యమనే చెప్పాలి. పైగా లెనిన్ సోలోగా రావడం ఉత్తమం. కంటెంట్ ఎంత బాగున్నా కాంపిటీషన్ లో కాకుండా ఒంటరిగా వస్తే ఓపెనింగ్స్ తో పాటు మంచి రెవిన్యూ చూడొచ్చు. పెద్ది వస్తుందో రాదో అనే అపనమ్మకంతో లెనిన్ ధైర్యంగా జూన్ 26 వేసేసుకుంది. ఒకవేళ మార్చుకోవాల్సి వస్తే మాత్రం అఖిల్ అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఫైర్ కావడం ఖాయం. మురళికిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన లెనిన్ లో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ కాగా తమన్ సంగీతం సమాకూరుస్తున్నారు.



# బిజినెస్ న్యూస్



## ఈ ఏడాది 25 వేల మంది ఫ్రెషర్లకు అవకాశం: TCS వెల్లడి





ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27) 25 వేలమంది ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు ప్రముఖ ఐటీ సేవల సంస్థ టీసీఎస్ వెల్లడించింది. డిమాండ్‌ను బట్టి మరింత మందిని నియమించుకుంటామని తెలిపింది. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ 44 వేల మంది ఫ్రెషర్లకు అవకాశం కల్పించింది. ప్రైవేటు సెక్టార్‌లో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులను నియమించుకున్న సంస్థగా నిలిచింది. ఈ మేరకు టీసీఎస్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు మాట్లాడారు. ఇతర కంపెనీల నుంచి ఉద్యోగులను నియమించుకునే విషయంలో కంపెనీ తన విధానంలో ఏమైనా మార్పులు చేసిందా? అని ప్రశ్నించగా.. సాధారణంగా ఒక ఫ్రెషర్‌కి ట్రైనింగ్ ఇచ్చి అతడు పూర్తి స్థాయి ఉద్యోగిగా అందుబాటులోకి రావడానికి 9 నెలల సమయం పడుతుందన్నారు. అదే ఇతర కంపెనీ ఉద్యోగి అయితే వెంటనే అందుబాటులోకి వస్తారన్నారు. వ్యాపార అవసరాలను బట్టి నియామక వ్యూహాలు మారుతూ ఉంటాయని కృతి వాసన్ పేర్కొన్నారు. గడిచిన మూడేళ్లలో కనీసం 40 వేలు, అంతకంటే ఎక్కువ మంది ఫ్రెషర్లను కంపెనీ నియమించుకుంటూ వచ్చిందని పేర్కొన్నారు.

లేఆఫ్‌లపై..

2025-26 ఆర్థిక సంవత్సరంలో 12 వేల మంది ఉద్యోగులను టీసీఎస్ తొలగించిన సంగతి తెలిసిందే. మరో రౌండ్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందా? అని ప్రశ్నించగా.. కంపెనీలో మెరుగైన పనితీరు కనబరిచినంత వరకు కెరీర్‌కు ఇబ్బంది లేదని పేర్కొన్నారు. గతేడాది కోతలకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణమన్న వాదనలను ఈ సందర్భంగా తోసిపుచ్చారు. తొలగించిన ఉద్యోగులు చాలా మంది సీనియర్ లెవల్‌కు చెందిన వారని తెలిపారు.

## వజ్రాలకు పెరుగుతున్న డిమాండ్



దేశీయంగా సహజసిద్ధమైన వజ్రాభరణాల మార్కెట్ గణనీయంగా విస్తరిస్తోంది. 2030 నాటికి ఇది రూ. 1.50 లక్షల కోట్లకు చేరనుంది. పటిష్టమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, మారుతున్న వినియోగదారుల అభిరుచులు ఇందుకు దోహదపడనున్నాయి. డిబీర్స్ గ్రూప్ ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి భారత్‌లో నేచురల్ డైమండ్ జ్యూయలరీ మార్కెట్ భారీ వృద్ధి దశలోకి ప్రవేశిస్తోందని రిపోర్ట్ పేర్కొంది. డైమండ్స్ అనేవి వివాహంలాంటి సంప్రదాయ సందర్భాలకే పరిమితం కాకుండా రోజువారీ ధరించేందుకు కొనుగోలు చేసే ఉత్పత్తుల కేటగిరీలోకి చేరుతున్నాయని వివరించింది. మహిళల్లో ఆర్థిక స్వాతంత్రం పెరుగుతుండటం, జనరేషన్ జెడ్, మిలీనియల్స్ ఆకాంక్షలు ఇందుకు తోడ్పడుతున్నాయి. ఈ వర్గం వాటా మొత్తం మార్కెట్ విలువలో 86 శాతంగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. వజ్రాలకు డిమాండ్ కేవలం మెట్రోల్లోనే కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు కూడా గణనీయంగా కనిపిస్తోంది. వ్యక్తిగత ఆదాయాలు పెరిగే కొద్దీ కొత్త తరం వినియోగదారులు సిసలైన, అరుదైన, సహజసిద్ధమైన వజ్రాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని డిబీర్స్ గ్రూప్ గ్లోబల్ ఎస్‌వీపీ శ్వేతా హరిత్ తెలిపారు.

## డీజిల్, ఏటీఎఫ్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్ పెంపు



డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతులపై ఆయిల్ కంపెనీలకు వచ్చే అసాధారణ లాభాల మీద పన్నులను (విండ్‌ఫాల్ ట్యాక్స్) కేంద్రం పెంచింది. దీనితో ఇది డీజిల్‌పై లీటరుకు రూ. 21.50 నుంచి రూ. 55.5కి, విమాన ఇంధనం ఏటీఎఫ్‌పై లీటరుకు రూ. 29.5 నుంచి రూ. 42కి పెరిగింది. ప్రస్తుతం పెట్రోల్ ఎగుమతులపై ఎలాంటి సుంకాలు లేవు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశీయంగా ఇంధన లభ్యతను పెంచేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల హెచ్చుతగ్గులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ పన్నులను క్రమపద్ధతిలో సవరిస్తూ వస్తోంది. దేశీయ చమురు ఉత్పత్తిదారులు అంతర్జాతీయ ధరల పెరుగుదల వల్ల పొందే అదనపు ప్రయోజనాలను నియంత్రించడమే ఈ పన్ను ప్రధాన ఉద్దేశం. ఈ పెంపు వల్ల ప్రభుత్వ ఖజానాకు అదనపు ఆదాయం సమకూరడమే కాకుండా, దేశీయ రిఫైనరీలు తమ ఉత్పత్తులను విదేశాలకు తరలించకుండా స్థానిక మార్కెట్ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేలా చేస్తుంది.


## బెంజ్ కీలక నిర్ణయం: నాలుగు మోడల్స్‌కు గుడ్‌బై!



ప్రముఖ వాహన తయారీ సంస్థ మెర్సిడెస్-బెంజ్.. ఇండియన్ మార్కెట్ నుంచి A-క్లాస్ సెడాH, EQA, EQB, EQE SUVలను నిలిపివేసింది. కంపెనీ ఈ నాలుగు మోడళ్లను తన అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా తొలగించింది. మెర్సిడెస్ బెంజ్.. కొత్త ప్రీమియం కార్లను దేశీయ విఫణిలో లాంచ్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న నాలుగు మోడల్స్ నిలిపివేసింది. కాగా సంస్థ ఏప్రిల్ 24న మూడవతరం సీఎల్ఏ కారును లాంచ్ చేయనుంది. మార్చి 2021లో ప్రారంభమైన ఏ-క్లాస్ లిమోసిన్, గతంలో భారతదేశంలో అత్యంత సరసమైన మెర్సిడెస్-బెంజ్‌గా ఉండేది, దీని ధరలు రూ. 44.46 లక్షల నుంచి రూ. 45.92 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉండేవి. దాని ఉత్పత్తి నిలిపివే యడంతో, ఇప్పుడు GLA SUV ఈ స్థానంలోకి చేరనుంది. ఈ కారు ధరలు సుమారు రూ. 51.80 లక్షల నుంచి రూ. 55 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంది. దీన్నిబట్టి చూస్తే బెంజ్ కారు ప్రారంభ ధర పెరిగినట్లు స్పష్టమవుతోంది. జీఎల్ఏ కారుకు ఎలక్ట్రిక్ ప్రతిరూపంగా నిలిచిన EQA, భారతదేశంలో మెర్సిడెస్-బెంజ్ యొక్క అత్యంత సరసమైన బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం, దీని ప్రారంభ ధర సుమారు రూ. 66 లక్షలు. మెర్సిడెస్ బెంజ్ లాంచ్ చేయనున్న కొత్త ఎలక్ట్రిక్ కారు జూూా జుం 800-వోల్ట్ ఎలక్ట్రికల్ సిస్టమ్‌ను కలిగి ఉంది. ఇది భారతదేశంలో లాంచ్ కానున్న దీని ఎంట్రీ-లెవల్ 85ఎౌ్ట 250ం వెర్షన్, ఔూా సైకిల్ ప్రకారం.. సుమారుగా 792 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. వెనుక భాగంలో అమర్చిన ఎలక్ట్రిక్ మోటార్ 272 హార్స్ పవర్ ఉత్పత్తి చేస్తుంది, దీనివల్ల సీఎల్ఏ ూా 250ం కేవలం 6.7 సెకన్లలో పూర్తిగా ఆగి ఉన్న స్థితి నుండి 100 కిమీ/గం వేగాన్ని అందుకోగలదు.

## సంపాదనంతా నీళ్లలా ఖర్చయిపోతున్నదా..

### అయితే ఈ మనీ సేవింగ్ టిప్స్ మీ కోసమే..!




మనిషి సంతోషంగా జీవించాలంటే బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చుకోగలగాలి. ఆ అవసరాలన్నీ డబ్బుతో ముడిపడి ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరు అవకాశాలు, వనరులను బట్టి తమతమ స్థాయిలో డబ్బు సంపాదించే ప్రయత్నం చేస్తుంటారు. అయితే సంపాదించిన డబ్బును ఎలా పొదుపు చేయాలనేది చాలామందికి తెలియదు. మనిషి సంతోషంగా జీవించాలంటే బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చుకోగలగాలి. ఆ అవసరాలన్నీ డబ్బుతో ముడిపడి ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరు అవకాశాలు, వనరులను బట్టి తమతమ స్థాయిలో డబ్బు సంపాదించే ప్రయత్నం చేస్తుంటారు. అయితే సంపాదించిన డబ్బును ఎలా పొదుపు చేయాలనేది చాలామందికి తెలియదు. అందుకే అతిగా ఖర్చు చేస్తారు. అలా అనవసరపు ఖర్చు చేయడంవల్ల చేతిలో డబ్బు నిలువదు. అత్యవసర పరిస్థితులు ఎదరైనప్పుడు చేతిలో డబ్బులు లేకపోతే అవస్థలు పడాల్సి వస్తుంది. అలాంటి అవస్థలు తప్పాలంటే సంపాదించిన దానిలో నెలకు కనీసం 1% నుంచి 5% అయినా సేవ్ చేయాలని నిపుణులు చెబుతున్నారు. మరి మనీని ఎలా సేవ్ చేయాలో ఇప్పుడు చూద్దామా..?

కార్డులకు దూరం

ఈ రోజుల్లో డెబిట్, క్రెడిట్ కార్డులు, ఫోన్ పే, గూగుల్ పే లాంటి ఆన్‌లైన్ చెల్లింపులు పెరుగుతున్నాయి. చాలామంది నగదుకు బదులుగా వాటినే ఉపయోగించేందుకు ఇష్టపడుతున్నారు. అయితే కార్డులను ఉపయోగించడంవల్ల మీరు సాధారణం కంటే ఎక్కువ డబ్బును ఖర్చు చేస్తారని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే మీ కార్డులో నుంచి ఎంత డబ్బు బయటకు వెళ్తుందో పట్టించుకోరని, అతిగా ఖర్చు చేసి తిరిగి చెల్లించాల్సి వచ్చినప్పుడు బాధపడాల్సి వస్తుందని చెబుతున్నారు. కాబట్టి కార్డులకు బదులుగా నగదును ఖర్చులకు వాడితే భయంతో తక్కువ ఖర్చు చేస్తారని అంటున్నారు.

## తగ్గని భక్త జనం



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ తగ్గుముఖం పట్టడం లేదు. వేసవి సెలవుల దృష్ట్యా ఆదివారం ఉదయం ఆలయం తెరిచే సమయానికి అన్ని క్యూలైన్లు నిండిపోయాయి. ఇక రాహు కేతు పూజల నిర్వహణకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. సామాన్య భక్తులు దర్శనం కోసం మూడు గంటల మేర నిరీక్షించాల్సి వచ్చింది, రాత్రి ఆలయం మూత వేసే సమయానికి 32 వేల మంది పైగా భక్తులు దర్శించుకున్నారు రాహు కేతు పూజలు ప్రత్యేక శీఘ్ర అంతరాలయ దర్శన టికెట్లు భారీగా అమ్ముడు పోయాయి.

## హనుమయ్యా... ఇవేం మోసాలయ్యా?



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తులకు దుకాణదారులు, దళారులు వీలైనంతగా మోసాలకు గురి చేస్తున్నారు. బిక్షాల గాలిగోపురం వద్ద, సన్నిధి వీధిలోని రామాలయం వద్ద హనుమంతుని విగ్రహం ముంది. రాహు కేతు పూజలు నిర్వహించుకునేందుకు వచ్చే భక్తులకు అవసరం లేకున్నా బలవంతంగా ఒక్కో పసుపు దారం రూ. 100, ఎంత వయస్సు ఉంటే అన్ని దారాలు కట్టాలని, లేకపోతే దోషమని, భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నేతి దీపాలు ఒక్కోటి 200 వంతున, టెంకాయలు రెండు మూడు వందలకు విక్రయిస్తున్నారు. ఆంజనేయ స్వామి కాళ్లకు పసుపు దారం కట్టిస్తూన్నారు . ప్రస్తుతం ఆంజనేయస్వామి పాదాల చుట్టూ ఈ దారాలు పేరుకు పోయాయి. ఇకనైనా ఈ తరహా మోసాలకు అడ్డుకట్ట వేసే విధంగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

## బస్టాండా.. ఆటో స్టాండా?

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తులు దర్శనమయ్యాక, వారి గమ్యస్థానాలకు వెళ్లేందుకు వీలుగా బిక్షాల గాలిగోపురం వద్ద బస్సులు నిలిపే ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. బస్సులు నిలిపేందుకు వీలు లేకుండా ఆటోలు ఇబ్బడి ముబ్బడిగా పెట్టేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ అంతరాయంతో పాటు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. తిరుపతికి వెళ్లాలంటే కొందరు ఆటోవాలాలు భక్తులను ఏపీసీడ్స్ కూడలిలో దింపి వచ్చేస్తున్నారు. ఇక్కడ నుంచి ఆటోకు చార్జీలు, అక్కడకు వెళ్లాక బస్సుల్లో సీటు దొరక్క మళ్లీ ఆర్టీసీ బస్టాండ్ కు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

## బోయకొండ గంగమ్మ దేవస్థానం వార్షిక ఆదాయం పెరుగుదల



**చౌడేపల్లి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బోయకొండ గంగమ్మ ఆదాయం పెరిగినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. కూటమి ప్రభుత్వ చొరవతోనే బోయకొండ గంగమ్మ ఆలయ వార్షిక ఆదాయం పెరిగినట్లుగా స్థానికులు పేర్కొన్నారని, ఆదివారం బోయకొండ గంగమ్మ ఆలయ పరిపాలన భవనంలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వార్షిక ఆదాయ ఆలయ అభివృద్ధిపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్షిక ఆదాయం రూ. 12 కోట్ల నుంచి 16 కోట్లుకు పెరినట్లు ఆయన వివరించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా భక్తులు ఆకర్షితులు కావడంతోపాటు, కూటమి ప్రభుత్వం దేవస్థానంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోనే శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో అభివృద్ధి సాధ్యమైందన్నారు. వార్షిక ఆదాయం పెరుగుదలకు కూటమి ప్రభుత్వం చేపట్టిన విధానాలు వాటిని చేరవేయడంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం మండల నాయకత్వం చేసిన కృషి అభినందనీయం ఈవో ఏకాంబరం చెప్పారు. బోయకొండ సమీపంలోని భవాని నగర్ గంగాపురం ఆలయం కొండ కింద నుంచి మెట్ల మార్గం, పుష్కరిణి, పెద్ద భోగం చిన్న భోగం, అమ్మవారి సన్నిధానంలోని క్యూలైన్ల ఆధునీకరణ , పార్కింగ్ స్థలం, పర్యాటక కేంద్రంగా మార్చేందుకు స్థల సేకరణ సంవత్సర కాలంలోనే జరిగాయన్నారు. గంగమ్మ ఆలయంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ 5.33 కోట్ల రూపాయలు అమ్మవారికి కానుకలుగా సమర్పించారని, ఆదాయం పెరగడానికి అధికారులు, తెలుగుదేశం పార్టీ, నాయకత్వం కృషి వుందన్నారు. దేవస్థానంలో జరుగుతున్న ప్రతి కార్యక్రమంలోనూ కూటమి ప్రభుత్వ మండల నాయకత్వం చొరవచూపి అవినీతి, అక్రమాలకు చోటు లేకుండా చేయడంతో వార్షిక ఆదాయం పెరిగిందన్నారు. కొండ కింద యాత్రికుల వసతి గృహాలు, మౌలిక వసతుల కల్పన వంటివి స్వీయ పర్యవేక్షణలో జరుగుతుండడం విశేషమన్నారు. రానున్న కాలంలో బోయకొండ మరింత అభివృద్ధి జరుగుతుందని భక్తులు అంటున్నారు. వార్షిక ఆదాయం పెరిగినందుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, దేవస్థానం అధికార వర్గానికి సహకరిస్తున్న స్థానికులను అభినందించారు.





## వెండి కిరీటం విరాళం



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ ఏడు గంగమ్మల అమ్మవారికి పట్టణానికి చెందిన వి.కామేశ్వరి, కుమారుడు మనోజ్ కుమార్ సాయి లక్ష రూపాయల విలువైన వెండి కిరీటాన్ని ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులుకి అందజేశారు. వీరికి ఆలయ అధికారులు స్వామి అమ్మవారి అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసి, వేద పండితులచే శాలువా సత్కరించారు. ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అనుబంధ ఆలయాల ఇన్చార్జి లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## జూలై నెల దర్శన కోటా విడుదల



**తిరుమల, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** 2026 జూలై నెలకు సంబంధించి వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు టీటీడీ విడుదల చేసింది. శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను ఏప్రిల్ 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న 10 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు కోటాను 21న 3 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న 10 గంటలకు విడుదల చేయనున్నారు. శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న 11 గంటలకు విడుదల చేయనున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న 3 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న 3 గంటలకు విడుదల చేస్తారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోగలరు.

## ప్రతి డివిజన్‌లో జనసేన జెండా రెపరెపలు

### - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జీవకోనలోని పార్వతినగర్ లో జనసేన జెండాను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు. జనసేన నాయకులు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుని లక్ష్యం కావాలని పిలుపుచిచ్చారు.కార్పోరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో జనసేన జెండాను ఎగురు వేస్తామని ఆయన చెప్పారు. కూటమి ధర్మానికి కట్టుబడే పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికలనాటికి ప్రతి డివిజన్‌లోనూ పార్టీ బలపడేలా చర్యలు తీసుకుంటన్నట్లు చెప్పారు. జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, జనసేన సభ్యత్వం నమోదుకు ఈసారి భారీ స్పందన లభిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎవరైనా జనసేన క్రీయాశీలక సభ్యత్వం తీసుకోకుండా ఉంటే వెంటనే తీసుకోవాలని ఆయన కోరారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి ప్రతి కార్యకర్తా తీసుకెళ్ళాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కోరారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నాయకత్వంలో ప్రతి డివిజన్ లో జనసేన జెండా ఎగర వేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, వీర, సురేష్, మదన్, ఈశ్వరయ్య, యాకసి, ఈసు, మూర్తి, వెంకటరమణ, ఆముదాల వెంకటేష్, రాజేష్ ఆచ్చారి, రమేష్ నాయుడు, బాబ్జీ,శ్రావణ్, కట్టా రామకృష్ణ, హెచ్ డిసి సభ్యులు మునస్వామి, కిరణ్, భాను, ఆళ్వార్ మురళీ, మంజు తదితరులు పాల్గొన్నారు.

## మే 10న సౌత్ ఇండియా కురుబ సంఘం సర్వసభ్య సమావేశం

### - కురుబ సంఘం నాయకులు జబ్బల శ్రీనివాసులు



**తిరుపతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సౌత్ ఇండియా కురుబ, కురుమ, (కురుంబన్, గురువాహన్, దంగర్ సంగం) జాతీయ సంఘం ఆధ్వర్యంలో మే 10న తిరుపతి రామతులసి కళ్యాణ మండపం లో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలువబడుతున్న కురుబల ఐఖ్యత కోసం క్షేత్ర సాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నామని, కురుబ కురుమ సౌత్ ఇండియా రాష్ట్ర నాయకులు జబ్బల శ్రీనివాసులు చెప్పారు. ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటగా కురుబలను గుర్తించి వైఎస్ఆర్సిపి నాయకులు జగన్ మోహన్‌రెడ్డి రెండు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ టికెట్ కేటాయించడం, యువ నాయకులు నారా లోకేష్ పాదయాత్రలో కురుబలను గుర్తించి గత ప్రభుత్వం కంటే మిన్నగా కురుబల అభివృద్ధికి సీట్ల కేటాయిస్తామని, రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని రెండు ఎంపీ, టికెట్లు రెండు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించడం పట్ల ఇరువురికి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు . తమ పోరాటఫలితంగానే ఇప్పుడు కురుబలకు నామినేటెడ్ పదవులు , ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు , ప్రభుత్వాలు కేటాయిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి వేలాదిమంది ఈ సర్వసభ్య సమావేశానికి హాజరుకానున్నారని చెప్పారు. తిరుమలలో భక్త కనకదాసు మఠానికి స్థలం కేటాయించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని రెడ్డి కుమార్ గౌడ్ కోరారు. తిరుపతి చుట్టుపక్కల పది కిలోమీటర్ల పరిధిలో కురుబ భవన్ కోసం స్థలం కేటాయించాలని, స్థలం కేటాయించని పక్షంలో తానే ప్రభుత్వ వ్యాల్యూ ప్రకారం భూమిని కేటాయిస్తే ప్రభుత్వానికి మార్కెట్ విలువ చెల్లించి భవనం నిర్మించుకుంటామన్నారు. సమావేశంలో సౌత్ ఇండియా నాయకులు జబ్బల శ్రీనివాసులు, లాయర్ రవిశంకర్,రెడ్డి కుమార్ గౌడ్, రమణ, ఆడిటర్ ఆనంద్, అన్నమయ్య జిల్లా నాయకులు ఈశ్వరయ్య,కొల్లే ఇంద్ర కుమార్,గుడి రామాంజనేయులు, తంబళ్లపల్లి సర్పంచ్ శ్రీనివాసులు, కురుబ సంఘం యువ నాయకులు గుడి శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో నూ పిజిఆర్ఎస్ - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఈ నెల 13 వ తేదీ సోమవారం (నేడు) కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదివారం తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన అర్జీలు పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్‌అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




## మే 5వ నుంచి 13 వరకు గంగజాతర

### - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు - జాతర పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**తిరుపతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తాతయ్యగుంట గంగమ్మ జాతర ఆహ్వాన పత్రిక, కరపత్రం, గోడ పత్రికలను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు మే 5వ తేది రాత్రి చాటింపుతో తాతయ్యగుంట గంగ జాతర ప్రారంభమై, మే 13వ తేది తెల్లవారు జామున విశ్వరూప దర్శనంతో ముగుస్తాయని ఆయన వెల్లడించారు. మే 12వ తేది అంగరంగ వైభవంగా గంగ జాతర జరుగు తుందని, జాతర పనులను ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్, పాలకమండలి సభ్యులు నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. చుట్టు పక్కల గ్రామాలతో పాటు రాయలసీమ వ్యాప్తంగా అమ్మవారి ఆశీస్సుల కోసం జాతరకు తరలి వస్తారని, సామాన్య భక్తులకే పెద్దపీటవేస్తామని చెప్పారు. జాతర సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ శాఖల సమన్వయంతో పగడ్బందీ ఏర్పాట్లు చేస్తామన్నారు. గంగజాతరను రాజకీయాలకు అతీతంగా నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్ చెప్పారు. తమిళనాడు, కర్నాటక నుంచి జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. జాతర పనులను పాలకమండలి సమిష్టిగా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, శ్యాప్ ఛైర్మన్ రవినాయుడు, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, జేబి శ్రీనివాస్, పులుగోరు మురళీ, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ వి ఎం శ్రీధర్, ,కంకణాల రజనీకాంత్, జలపోతు చంద్ర, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, ఆముదాల వెంకటేష్, జానకీరామ్ రెడ్డి, ఆళ్వార్ మురళీ, కీర్తన, సుభాషిణి, రాజేష్ ఆచ్చారి, శిరీష, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'

**తిరుపతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుపతి, ఏప్రిల్ 12: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13వ తేదీ సోమవారం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ, డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గంగల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు. తిరుపతి - 8712652679, చిత్తూరు-7993147979, నెల్లూరు: 08612320427, అన్నమయ్య: 9440817449, కడప: 08562242457, కర్నూలు: 7382614308, నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350, శ్రీసత్యసాయి: 9963707847.

## స్లీపర్ బస్సు స్వాధీనం




**తిరుపతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు తిరుపతికి వస్తున్న కాంట్రాక్ట్ క్యారేజ్ వాహనాలపై రవాణా శాఖాధికారులు విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీల నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల భద్రత ప్రధాన లక్ష్యంగా రహదారి భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయించే దిశగా ఈ తనిఖీలు చేస్తున్నారు. వారం రోజులుగా జిల్లాలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రధాన రహదారులు, చెక్‌పోస్టులు , టోల్ గేట్ల వద్ద నిరంతర తనిఖీలు జరుపుతున్న నేపథ్యంలో జగదల్పూర్ నుండి తిరుపతి వైపు ప్రయాణిస్తున్న ఒక కాంట్రాక్ట్ క్యారేజ్ స్లీపర్ బస్సు నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి సీజ్ చేశారు. వాహన నిర్మాణం, బెర్త్‌ల అమరిక, భద్రతా ప్రమాణాల విషయంలో లోపాలు ఉన్నందున, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇతర కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, 40 బస్సులపై కేసులు నమోదు చేశామన్నారు. ఆరు లక్షల రూపాయల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు దామోదర్ నాయుడు, శ్రీనివాసరావు,మోహన్ కుమార్, అతికానాజ్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్, వర్మ, స్వర్ణలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి మురళీమోహన్ మాట్లాడుతూ, ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా నిబంధనలను ఉల్లంఘించే వాహన యజమానులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో తనిఖీలు మరింత కఠినంగా, నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. వాహన యజమానులు రవాణా శాఖ నిబంధనలను పాటించి, రహదారి భద్రతకు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం కోరారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 13వ తేది సోమవారం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No. 19-9-3A/1, Jayanagar, Ramanuja Circle, Tirupati - 517501 and Printed at SKYLINE Press,
D.No. 19-9-3A/1, Jaya Nagar, Tirupati- 517501, Associate Editor: K. Neeraja, Ph:0877-2239899, email : netimanadesamdailytpt@gmail.com; Postal Reg. No TRP/139/2025-2027